ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
Connect us - @prajaprashna

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 182, పేజీలు - 08

గురువారం, సెప్టెంబర్ 28, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## అధిష్టానంపై జంగ్

### - బీజేపీలో ఏం జరుగుతోంది.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మొన్న వివేక్ ఇంట్లో భేటీ, నిన్న విజయశాంతి ఇంట్లో భేటీ, కీలక నేతలందరూ వస్తున్నారు. గంటల తరబడి సమావేశాలు నిర్వహిస్తున్నారు. మీడియాకు ఏవేవో లీకులు ఇస్తున్నారు. సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతున్నారు. అందులోనూ మార్మికతను ప్రదర్శిస్తున్నారు. ఇంతకీ ఇలా ప్రత్యేకంగా భేటీలు కావలసిన అవసరం ఏంటి.? రాష్ట్రానికి ప్రధానమంత్రి వస్తున్న వేళ ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటి.? క్రమశిక్షణకు మారుపేరైన పార్టీలో ఇలాంటి ఉదంతాలు ఎలాంటి సంకేతాలు ఇస్తున్నాయి? వచ్చే ఎన్నికల్లో సంఘటితంగా ఉండాల్సిన నాయకులు ఇలా విడివిడిగా భేటీలు నిర్వహించడం వెనుక ఏంటి కారణాలు ఏంటి.? ఇంతకీ ఆ పార్టీలో ఏం జరుగుతున్నది.?పార్టీ అధిష్ఠానంతో తాడోపేడో తేల్చుకోవడానికి కొంతమంది బీజేపీ అసంతృప్త సీనియర్లు సిద్ధమైనట్టు తెలుస్తోంది. పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకు తాము చేసే ప్రతిపాదనలకు అధిష్ఠానం సానుకూలంగా స్పందించకపోతే ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచనలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. రాష్ట్రంలో ఒకవైపు ఎన్నికలు సమీపిస్తుండటం, మరోవైపు పార్టీకి ప్రజాదరణ పడిపోతున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అధిష్ఠానానికి తక్షణ కర్తవ్యాన్ని వివరించాలని పలువురు సీనియర్ నేతలు కొద్దిరోజుల నుంచి ప్రయత్నిస్తున్నారు. అయితే, వీరితో భేటీకి అధిష్ఠానం నుంచి సానుకూల సంకేతాలు అందకపోవడంతో వారు అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గడిచిన పది రోజుల్లో రెండుసార్లు సమావేశమైన సీనియర్లు మంగళవారం మరోసారి భేటీ అయ్యారు. బీజేపీ వర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం.. పార్టీ జాతీయ కార్యవర్గసభ్యురాలు విజయశాంతి నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీలు వివేక్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు, పార్టీ అధిష్ఠానం వైఖరిపై చర్చించారు. బీఆర్ఎస్ పట్ల కఠిన వైఖరి అనుసరించకపోవడం వల్ల బీజేపీ–బీఆర్ఎస్ ఒక్కటే అన్న ప్రచారానికి ఊతమిచ్చినట్లు అవుతోందని వారు



అభిప్రాయపడ్డారు. "సీఎం కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఉద్యమకారులంతా బీజేపీ వైపు మొగ్గుచూపారు. అయితే, వారిని పార్టీ దూరం చేసుకుంటోంది. కేసీఆర్ ప్రభుత్వ అవినీతిని ఉపేక్షించే ప్రసక్తేలేదని అధినాయకత్వం మాకు స్పష్టమైన హామీ ఇచ్చింది.. అయినా

6లో

## కేజ్రీవాల్‌కు కేంద్రం షాక్

### - సీబీఐ విచారణకు ఆదేశం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసం పునర్నిర్మాణంపై వచ్చిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ బుధవారం సీబీఐ విచారణకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై ప్రాథమిక విచారణ (పీఈ)ని నమోదు చేసింది. అక్టోబర్ 3లోగా అన్ని పత్రాలను అందజేయాలని ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌ను సీబీఐ ఆదేశించింది. ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నిర్వహించిన విచారణలో వెలుగులోకి వచ్చిన అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థ అన్ని కోణాల్లోనూ విచారించనుంది. దీనిపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సీబీఐ డైరెక్టర్‌కు మే నెలలో ఐదు పేజీల లేఖ రాశారు. దీని ఆధారంగా కేంద్రం సీబీఐ విచారణకు ఆదేశించింది. అంతేకాకుండా దీనిపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)ను హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఢిల్లీలోని సివిల్ లైన్స్‌లోని తన అధికారిక నివాసం పునర్నిర్మాణం, సుందరీకరణ కోసం దాదాపు రూ. 45 కోట్లు ఖర్చు చేశారని బీజేపీ ఆరోపించడంతో వివాదం చెలరేగింది. తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో వివాదం చెలరేగింది. దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని, అక్రమాలకు సంబంధించిన అన్ని రికార్డులు భద్ర పరచాలని లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. దీనిపై విచారణ జరిపిన చీఫ్ సెక్రటరీ గవర్నర్‌కు నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా దర్యాప్తు ప్రారంభించాలని సక్సేనా సీబీఐకి లేఖ రాశారు.

6లో

## రెండు కీలక బిల్లులకు ఆమోదం

- బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి బుగ్గన
- ఆమోదించిన అసెంబ్లీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ అసెంబ్లీ సమావేశాలు చివరి రోజు ప్రారంభమయ్యాయి. ఉదయం 9గంటలకు ప్రశ్నోత్తరాలతో సభ మొదలైంది. ఆ తర్వాత విద్యారంగంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులపై శాసనసభలో చర్చించారు. గత ప్రభుత్వం విద్యను వ్యాపారంగా మారిస్తే సీఎం జగన్ విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని చెప్పారు వైసీపీ సభ్యులు. విద్యారంగం రాష్ట్ర అభివృద్ధి కీలకమన్నారు. డిజిటల్ విద్యాను పేదవారికి చేరువ చేసిన నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. అమ్మఒడి ద్వారా 42 లక్షల

6లో

## కాంగ్రెస్‌లో కాక రేపుతున్న

# బీసీ నినాదం

- కాంగ్రెస్ లో తెరపైకి బీసీ నినాదం
- మూకుమ్మడిగా ఏకమైన బీసీ నాయకులు
- ఇప్పటికే పలు ధఫాలుగా బీసి నాయకుల సమావేశాలు
- త్వరలో ఢిల్లీ వేదికగా బీసి నాయకుల లాబియింగ్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీలో మరో లొల్లి మొదలైంది. టికెట్ల కేటాయింపులో ఈసారి బీసీ నాయకులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలనే నినాధం తెరపైకి వచ్చింది. మరికొద్ది రోజుల్లో తెలంగాణ అసెంబ్లీకి పోటీ చేయబోయే కాంగ్రెస్ అభ్యర్థుల తోలి జాబితాను ప్రకటించేందుకు టీపీసీసీ, స్క్రీనింగ్ కమిటీ కసరత్తు చేస్తుండగా, ఇప్పుడు అకస్మాత్తుగా బీసీ నినాధం తెరపైకి వచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ బీసీ నేతలు స్వరం పెంచుతున్నారు. ఈసారి తమ కోటా సీట్లు పెంచాల్సిందేనని డిమాండ్ చేయడంతో పాటు, దీనిని సాధించుకునేందుకు వరుసగా సమావేశాలు నిర్వహిస్తు హై కమాండ్ కు హెచ్చరికలు జారీ చేయడం విశేషం కాంగ్రెస్ ప్రకటించబోయే 119 అభ్యర్థుల జాబితాలో కనీసం 40 సీట్లు అయినా బీసీ నేతలకు కేటాయించాలని మీరి డిమాండ్. ఈ మేరకు బీసీ నేతలు కాంగ్రెస్ అగ్రనేతలను కలుసుకునేందుకు ఢిల్లీకి బయలుదేరారు. ఎప్పుడు లేని విధంగా కాంగ్రెస్ బీసీ లీడర్లు ఈ విధమైన డిమాండ్ తీసుకురావడం వెనుక కారణాలు ఏమిటంటే తెలంగాణలో 50% పైగా ఉన్న బీసీ జనాభా కు తగ్గట్టుగానే అసెంబ్లీ సీట్లు కేటాయించాలని

6లో

## పిటిషన్ అక్టోబరు 3కి వాయిదా

- ఆరోజు అన్ని వివరాలు వింటామన్న సీజేఐ
- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్
- సీజేఐ బెంచ్ ముందుకు చంద్రబాబు పిటిషన్
- ఫలించిన సిద్ధార్థ లూథ్రా ప్రయత్నం
- అరెస్ట్‌లో 17 ఏ వర్తిస్తుందని వాదించిన లాయర్లు
- సీజేఐ ధర్మాసనం ముందు లిస్టింగ్ కోసం ప్రయత్నం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)పై సుప్రీం కోర్టులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బుధవారం ఈ పిటిషన్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం ముందుకు రాగా న్యాయమూర్తులు విచారణకు విముఖత చూపారు. ఈ పిటిషన్‌పై నాట్ బి ఫోర్ మీ అని ధర్మాసనంలోని జస్టిస్ భట్టి వ్యాఖ్యానించడంతో మరో బెంచ్‌కు బదిలీ చేశారు. అయితే, ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వద్ద ప్రస్తావించేందుకు చంద్రబాబు తరపు లాయర్ సిద్ధార్థ లూథ్రా వెళ్లారు. సీజేఐ ధర్మాసనం ముందు చంద్రబాబు పిటిషన్‌ను ఆయన తరఫున లాయర్లు మెన్షన్ చేసే ప్రయత్నాలు ఫలించాయి. సీజేఐ ధర్మాసనం ఈ పిటిషన్‌పై వాదనలు వినడానికి సమ్మతించింది. ఈ సందర్భంగా మీకేం కావాలని చంద్రబాబు తరుపున లాయర్ సిద్ధార్థ లూథ్రాను సీజేఐ ధర్మాసనం ప్రశ్నించింది. లూథ్రా వాదనలు వినిపిస్తూ.. కేసు ఈ రోజు లిస్టయినా విచారణకు జరగలేదన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. 17ఏను అనుసరించలేదని తెలిపారు. ఈ సమయంలో సీఐడీ తరఫున లాయర్ రంజిత్ 17 ఏ సవరణ చేయకముందు ఈ కుంభకోణం జరిగిందన్నారు.

6లో

## కాంగ్రెస్‌కే వారంటీ లేదు,

# ప్రజలకు గ్యారెంటీలు ఇస్తారా.?

### - మంత్రి కేటీఆర్ చురకలు

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్‌కే వారంటీ లేదని, వారు గ్యారెంటీ హామీలు ఇస్తున్నారంటూ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండల కేంద్రం, లింగన్నపేట, కోళ్లమద్ది, నర్మాల గ్రామాల్లో నిర్మించిన 378 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బుధవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో

6లో



## అత్యాచారాలు, హత్యలపై

# ఎందుకు స్పందించడం లేదు?

### - ప్రభుత్వంపై పవన్ కల్యాణ్ మండిపాటు

- ఆడబిడ్డలపై సాగుతున్న దురాగతాల గురించి స్పందించాల్సిన బాధ్యత లేదా? అని నిలదీత
- విద్యార్థి దారుణ హత్యకు గురైతే ఎవరూ స్పందించలేదని వ్యాఖ్య
- పోలీసులు కేసు తీవ్రతను తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** చిత్తూరు జిల్లాలో ఇటీవలే అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని కేసుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. రాష్ట్రంలో ఆడబిడ్డలపై సాగుతున్న దురాగతాల గురించి మహిళా కమిషన్ కు స్పందించాల్సిన కనీస

6లో



## నేరుగా

# రంగంలోకి ప్రధాని

### - తెలంగాణలో కొత్త స్కెచ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బీఆర్ఎస్ మూడో సారి అధికారమే లక్ష్యంగా పని చేస్తోంది. కాంగ్రెస్ గ్యారంటీ ప్రకటనలతో అధికారం చేజిక్కుంచుకనే ప్రయత్నం ప్రారంభించింది. ఈ సమయంలో బీజేపీ రంగంలోకి దిగుతోంది. నేరుగా ప్రధాని వరుసగా మూడు రోజుల సమయంలో రెండు జిల్లల్లో బహిరంగ సభల్లో పాల్గొనున్నారు. ఇదే సమయంలో అభ్యర్దులను ఖరారు విషయంలోనూ కొత్త స్కెచ్ అమలుకు సిద్దమైంది.

### రెండు జిల్లాల్లో ప్రధాని సభలు

తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంది. తెలంగాణలో దూకుడు మీద కనిపించిన బీజేపీ కొంత కాలంగా వెనుకబడింది. బీఆర్ఎస్ కాంగ్రెస్ తో పోటీగా ఇప్పుడు బీజేపీ కొత్త కార్యాచరణ సిద్దం చేస్తోంది. బీజేపీ అధి నాయకత్వం తెలంగాణలో మొహరిస్తోంది. ప్రధాని మోదీ బహిరంగ సభలకు ముహూర్తం ఖరారైంది. ప్రధాని అక్టోబర్ 1,3 తేదీల్లో తెలంగాణలో పర్యటిస్తారు. అక్టోబర్ 1న మధ్యాహ్నం 1:30 గంటలకు బేగంపేటకు చేరుకుంటారు మోదీ. విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో 1.45 గంటల నుంచి 2.15 గంటల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శంకుస్థాపనలు,

6లో

## దేశ రాజకీయాల్లో చంద్రబాబు బిగ్ పర్సనాలిటీ

- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి
- చంద్రబాబుకు మద్దతు తెలిపే వాళ్ల ఓట్లు కావాలి కానీ వారి నిరసనకు అనుమతివ్వరా?
- నిరసన తెలియజేసేవాళ్లను అడ్డుకుంటే ప్రజలు చెంపలు వాయిస్తారన్న రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ వెళ్లి ధర్నా చేయవచ్చు కానీ టెక్కీలు ఇక్కడ చేయవద్దా?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు అరెస్టు ఏపీకి సంబంధించిన విషయం తెలంగాణ రాష్ట్రానికి ఏమి సంబంధం? అని మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయాలలో దుమారంగా మారాయి. చంద్రబాబు అరెస్ట్ అయితే హైదరాబాద్ లో ర్యాలీలు ఎందుకు? అంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని పలువురు నేతలు ఖండిస్తున్నారు. తాజాగా కేటీఆర్ వ్యాఖ్యలకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు విషయంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుపై నిరసనలు చేస్తే తప్పు ఏంటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా అమెరికాలో నిరసనలు తెలిపిన ఘటనలు ఉన్నాయని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

6లో

## మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు . ఎల్ ఓ సి అందజేత



**మంథని( ప్రశ్న న్యూస్ )** కాటారాం మండలంలోని గారేపల్లికి చెందిన మన్నేం జయలక్ష్మి కి మోటార్ న్యూరాన్ వ్యాధి (నరాల) కి సంబంధించిన( నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1లక్ష యాభై వేల ఎల్ వో సి మంజూరు చేయించిమంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది వారు కృతజ్ఞతలు తెలిపినారు

## అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని వినతి

- మేగనూరులో తెల్లరాయి అక్రమ త్రవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు
- మైనింగ్ అధికారులకు పిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు మండలం మేగనూరు గ్రామంలో ప్రభుత్వ భూముల్లో తెల్లరాయి అక్రమ త్రవ్వకాలను స్థానికులు అడ్డుకున్నారు..యంత్రాలతో తెల్లరాయిని వెలికితీస్తున్న వారిని నిలదీశారు..అక్రమ త్రవ్వకాలను అడ్డుకుని హిటాచీ యంత్రాన్ని అధికారులకు అప్పగించారు.. ఈ క్రమంలో చిల్లకూరులో మైనింగ్ ఏడీ కార్యాలయం ఎదుట బుధవారం మేగనూరు గ్రామస్తులు నిరసన చేపట్టారు..పశువుల మేత పోరంబోకు ప్రభుత్వ భూముల్లో తెల్లరాయి అక్రమ త్రవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మేగనూరు సర్పంచ్ కనుసన్నల్లో అక్రమ త్రవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు..అక్రమార్కులకు సహకరిస్తున్న వీఆర్ఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..ఈ మేరకు మైనింగ్ ఏడీ రంగకుమార్ కు సమస్యను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.న్యాయం చేయాలని విన్నవించుకున్నారు.ఇదిలా ఉండగా గత కొంత కాలంగా గూడూరు రూరల్ పరిధిలోని పలు పరిసర గ్రామాల రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా క్వార్ట్జ్ త్రవ్వకాలు యదేచ్ఛగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వుంటున్నాయి.

## కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి



జగిత్యాల (ప్రశ్న న్యూస్) ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు,స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పరితపించిన తొలితరం ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడి బజార్ లో బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ,బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు ,కమిషనర్ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు అండగా ఉంటా జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్

- భాదితునికి ఎల్ వో సి అందజేత



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గం మంథని పట్టణానికి చెందిన సుంకరి శ్రీనివాస్ %ూ/శీ% వెంకటీ అనారోగ్యంతో భాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి,పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సంప్రదించగా వారు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2,00,000 రూ ఎల్.ఓ.సి మంజూరు చేపించినా రు మంజూరైన ఎల్ వో సి ని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వ్యక్తిగత సహాయకులు నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి వారి కుటుంబ సభ్యుల కు అందజేయడం జరిగింది.వా రు కృతజ్ఞతలు తెలిపినారు

## నిధుల దుర్వినియోగంపై షోకాజ్ నోటీసు ?

- ఎమ్మెల్సీ ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జాభితాపూర్ గ్రామంలో వివిధ పనుల్లో జరిగిన 11 లక్షల 8 వేల 148 రూపాయల దుర్వినియోగంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం విచారణ చేపట్టారు. పీఆర్ విభాగం అధికారులు చేపట్టిన విచారణంలో 11 లక్షల 8 వేల 148 రూపాయల పనులపై అబ్యాంతరాలను వ్యక్తం చేశారు. ఇదే నివేదికను కలెక్టర్ కు సమర్పించగా 15 రోజుల్లోగా దుర్వినియోగమైన నిధులను పంచాయతీ ఖాతాలో జమచేయాలని లేకుంటే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోరదంటూ కలెక్టర్ ఆ గ్రామ సర్పంచ్ కు షోకాజ్ నోటీసు జారిచేసినట్లు తెలిసింది.



# అమాయకులను బురిడీ కొట్టిస్తున్న కేటుగాడు అరెస్టు డీసీపీ

- మాయమాటలతో మనీ చోరీ చేస్తున్న మోసగాడు.
- ప్రధాన కూడళ్లలో చేతివాటం ప్రదర్శిస్తున్న మోసగాళ్ళు.
- అమాయక మాటలు వింటే అంతే సంగతులు.
- బస్టాండ్లు, పెట్రోల్ పంపులు,బేకరిలు, ఐస్ క్రీమ్
- పార్లర్ల ఎంప్లాయిస్ టార్గెట్.
- ఏడు పోలీస్ స్టేషన్లో నిందితుడు పై కేసులు.



**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** దేశంలో ఉన్న ఇరవై తొమ్మిది రాష్ట్రంల్లో నెంబర్ వన్ రాష్ట్రంతెలంగాణ రాష్ట్రం.దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి కి వేదికైన తెలంగాణ రాష్ట్రం.దేశ నలుమూలల నుంచి బడ వ్యాపారస్థులు వివిధ రకాల బిజినెస్లు నిర్వహిస్తున్నారు.టిఎస్స్ లో వ్యాపారమే కాదు విద్యా, వైద్యం కోసం కూడా వివిధ రాష్ట్రాల ఎల్లలు దాటి తెలంగాణ లో శిక్షణ పొందుతున్నారు.హైద్రాబాద్ జంటనగరాల్లో అరకోటి పై పెచ్చు ప్రజలు నివసిస్తున్నారు. 2014 జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించినప్పటి నుంచి ప్రస్తుతం వరకు క్రైం రేట్ గణనీయంగా తగ్గింది.దేశంరాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని పోలీస్ శాఖ లో విప్లవాత్మకమైన మార్పులు చేర్పులు చేశారు ఇతర రాష్ట్రాల పాలకులు.భారత దేశంలో ఏ మారుమూల ప్రాంతంలో నేరం చోటు చేసుకున్న తెలంగాణ పోలీసుఅధికారుల సహాయం, సహకారంతో కేసు చిక్కుముడి వీడుతుంది.అంత గొప్ప తెలంగాణ రాష్ట్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమరేశ్వర్నాథ్, నిందితుడు స్వస్థలం వెస్ట్ గోదావరి.ఈజీ మనీ కోసం అమాయకులను టార్గెట్ చేస్తూ వారి వద్ద నుంచి విలువైన వస్తువులు, నగదు తస్కరించేవాడు.ఈ నిందితుడు ముఖ్యంగా జనసంచారం ఉన్న చోట తన చేతివాటం ప్రదర్శిస్తాడు.రాజేంద్రనగర్ జోన్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెస్ట గోదావరి జిల్లా కి చెందిన కంది బోయిన గంగ అమరేశ్వర్ నాథ్ వయస్సు 28సంవత్సరాలు.అతను అనుమానాస్పదంగా సంచరిస్తుంటే చేవెళ్ల పోలీసులు అదుపులో కి తీసుకున్నారు.విచారిస్తే నేరాల చిట్టా బట్టబయలు అయ్యింది. గతంలో బెంగుళూరు లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ, కరోనా సమయంలో ఉద్యోగం కోల్పోయి , ఈజీ మనీకీ అలవాటు పడ్డాడు.ఇతను చేసే నేరాలు చాకచక్యంగా అమాయకుల దృష్టి మరలించి అందిన కాడికి దోచుకుంటున్నారు.ఉన్నత విద్య అర్హత ఉన్న కూడా వల్లు వంచక ,తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలంటే కేవలం నేరాలు చేయడమే అనుకుని అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ, పెట్రోల్ పంపులు, బేకరిలు, ఐస్ క్రీం పార్లర్ల ఉద్యోగులను ట్రాప్ చేస్తూ డబ్బులు కొట్టేయడం అలవాటు చేసుకున్న నిందితుడు అమరేశ్వర్నాథ్.రాజేందర్ నగర్ జోన్ పరిధిలోరాజేంద్రనగర్,మైలార్ధేవ్పల్లి, నార్సింగ్, మాదాపూర్, గచ్చిబౌలి,శంకర్పల్లి, చేవెళ్ల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి.అలాగేనిందితుడు అమరేశ్వర్నాథ్అమాయకుల నుంచి కొట్టేసినరెండు లక్షల నగదు, స్కూటీ వాహనం తో పాటు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఎస్.ఓ.టి పోలీసులు.రాజేందర్నగర్ పరిధిలో ఉన్న ప్రజలు ఇలాంటి నేరస్థుల మాటలు నమ్మకండి, వారి నుంచి జాగ్రత్తలు వహిస్తూ , అనుమానం కల్గితే మాత్రం వేంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని రాజేందర్ జోన్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి కోరారు.

# పంచాయతీ రాజ్ శాఖ సమ్మె నోటీసు

**జగిత్యాల (ప్రశ్న న్యూస్ )** పంచాయత్ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పని చేస్తున్న 32 మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజరలకు మరియు గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న (1619) మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పేస్కేల్ జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గౌరవ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ గంగుల సంతోష్ కుమార్ గారికి సమ్మె నోటీసు అందజేసి మద్దతు తెలుపుటకు కోరడం జరిగినది.

### ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ తరుపున నిర్వహించే విధులు

నాటి నుండి నేటి వరకు రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు సంబందించిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలను అనగా పల్లె ప్రగతి-1,2,3,4, హరితహారం, జనన-మరణ ధృవీకరణలు, భవన నిర్మాణం - ఆస్తి మార్పిడి, వ్యాపార లైసెన్సులు, మంత్లీ అక్టివిటి, ఆసరా పెన్షన్ల నమోదు, ఎస్సీ, ఎస్టి, బిసి,మైనార్టీ కార్పోరేషన్లోన్లు, దళిత బంధు, బిసి బంధు, గృహ లక్ష్మి, అసెంబ్లీ (ఎమ్మెల్యే), పార్లమెంట్ (యం.పి.) ఎన్నికల పనులు మరియు గ్రామ పంచాయతీ సాదారణ ఎన్నికలలో,యంపిటిసి, జడ్ పి టి సి ఎన్నికల విధులను సమగ్రంగా నిర్వహించినాము, మరియు ప్రతి గ్రామ పంచాయతిలో,ఈ-గ్రామ్ స్వరాజ్, ప్లాన్ ప్లస్, పి.ఎఫ్.యం.ఎస్, ఆస్తుల జియో ట్యాగ్, లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ, మరియు గ్రా.పం ఆదాయ-వ్యయాలను ఎప్పటికప్పుడు కంప్యూటరికరణ చేస్తున్నాము. పంచాయతీ కార్యదర్శులు చేసే పనులన్నింటిని ప్రభుత్వ వెబ్సైట్లలో నమోదు చేస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ మా యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నము.

### పంచాయతిరాజ్ డిపార్ట్ మెంట్ టెక్నికల్ వింగ్ ఉద్యోగుల డిమాండ్లు

జిల్లా స్థాయిలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనెజర్లకు పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.మహిళా ఉద్యోగులందరికి వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలి.మా ఉద్యోగులందరికి ఆరోగ్య భీమా కల్పించి, మా యొక్క ఆరోగ్య భద్రతను కల్పించాలి. మా ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించి, మా యొక్క కుటుంబాలను ఆదుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్నీ వసతులను మరియు సహకారమును మా ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలి. ఇట్టి కార్యక్రమములో జిల్లాలోని ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హాస్పిటల్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

- బూడిద గణేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు




**మంథని( ప్రశ్నన్యూస్ )** మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు సెక్యూరిటీ వాళ్లకు ఐదు నెలల వేతనాలు చెల్లించాలని ఆస్పత్రి ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి హాస్పిటల్ సూపరిండెంట్ కంది శ్రీనివాస్ రెడ్డి కి వినత్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు సెక్యూరిటీ వాళ్లకు గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలను ఏలా పోషించుకుంటారని ప్రశ్నించారు పండగపూట కార్మికులు అర్ధాకలితో అలమటిస్తూ విధులకు హాజరవుతూ అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నెల నెల వేతనాలు అందకపోవడంతో ప్రైవేటు వడీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతూ వారి యొక్క కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. 5 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. బంగారు తెలంగాణలో పారిశుద్ధ కార్మికులు బజారున పడే పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారం రోజుల్లోగా వేతనాలు అందకుంటే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించార. ఈ కార్యక్రమంలో ఓదమ్మ, పద్మ, ప్రమీల, లక్ష్మి ,శ్రీకాంత్, చంద్రయ్య, శ్రావణ్, శ్రీను, అనసూయ, తదితరులు పాల్గొన్నారు

## మా ప్రతి అడుగు ప్రజల కోసమే

- ప్రతి నిమిషం ప్రజా సేవకే అంకితం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మా ప్రతి అడుగు ప్రజల సంక్షేమమం,అభివృద్ధి కోసం, ప్రజా సేవకే అంకితమని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. బుధవారం తన సోదరుడు సాయిరాం యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు ఈ మేరకు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ముఖ్య నాయకులు, సన్నిహితులు, బంధువులు,కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య బుధవారం అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేతలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రఘునాథ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రైనేజీ పైప్లైన్ పనులకు శంకుస్థాపన

**- పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గారికి ఎప్పుడు గానీ అన్నారు.భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీ రూ. 60 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(యుజిడి) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని,పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు కార్పొరేటర్లు,మా దృష్టికి తెచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో చర్యలు చేపట్టి పరిష్కరిస్తున్నామన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ కి ఒక కిలో మిటర్ చొప్పున భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులు మంజూరయ్యాయన్నారు. అందులో భాగంగా ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.అత్యవసరం ఉన్నచోట,నిత్యం డ్రైనేజీలు పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ఆయన తెలియచేశారు.ఏ చిన్న సమస్య అయిన మా దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు.అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్ర ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ రమేష్,ఏఈ రమేష్,జలమండలి మేనేజర్ సుబ్రమణ్యం,మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్,నాగమణి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, ఎంఐజీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ ముదిరాజ్, మహిళ అధ్యక్షురాలు జ్యోతి, వార్డ్ మెంబర్ తిలావత్, నాయకులు సంపత్ గౌడ్,కుమార్,చిన్న,మనీ, అద్నాన్,తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రావణ కష్టం లా ఆంధ్ర రాష్ట్రం

**- పైశాచిక ఆనందం కోసమే అక్రమ కేసులు**

**- కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ**

**- చంద్రబాబు అరెస్ట్ జగన్ శాడిజానికి నిదర్శనం**

**- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్మెంట్ పెద్ద కుంభకోణం అని ప్రచారమే తప్ప ఇందులో ఎలాంటి వాస్తవం లేదని ఇది కావాలనే రాజకీయ కక్షతో చేసిన పనేనని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు.జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా.రిమాండ్ నుండి త్వరగా బయటకు రావాలని కోరుతూ.రిలే నిరాహార దీక్షలు 15వ రోజులో భాగంగా.కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, మరియు పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు కోట మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో జరుగుతున్న దీక్షకు సంఘీభవం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమణలు జరిగాయని చంద్రబాబు నాయుడు గారిని అక్రమ రిమాండ్ కి పంపింది ఈ ప్రభుత్వం.ఎక్కడ అవినీతి జరిగిందో చెప్పకుండా కేవలం కక్ష పూరితంగా చేస్తుంది ఈ ప్రభుత్వం.జిల్లాలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లను సందర్శించాము. అప్పుడు పెట్టిన సెంటర్ నందు ఎక్విప్ మెంట్ లు అన్ని ఉన్నాయి.అక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు చెపుతున్నారు మేమంతా దీని వల్ల నేర్చుకుని ఈ రోజు ఉద్యోగాలలో స్థిరపడ్డామని చెపుతున్నారు.ఎక్కడ చంద్రబాబు నాయుడు రేపు ఎన్నికలలో ముఖ్యమంత్రి అవుతారో అని ఇబ్బంది పెట్టాలని ఇలా చేస్తుంది ఈ ప్రభుత్వం.ఎన్ని చేసిన రేపు అధికారంలోకి రాబోయేది చంద్రబాబు నాయుడు మాత్రమె అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,కోట మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి,రాష్ట్ర రైతు కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి,రాధాకృష్ణ రెడ్డి,వెంకటకృష్ణ రెడ్డి,జలీల్ అహ్మద్,విజయ్ భాస్కర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,కోకొల్లు మధు యాదవ్,చంద్ర శేఖర్,దార సురేష్,తీగల సురేష్, మురళి,పోలయ్య, మహిళలు రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి,పోలమ్మ, సుభాషిని,సుధా మండల కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నివాళులు.

**- మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్**



**మంథని( ప్రశ్నన్యూస్ )** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంథని మండల కాంగ్రెస్ నాయకులుసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి బాపూజీ చేసిన సేవలు మరువలేనివన్నారు. తొలి, మలిదశ తెలంగాణ పోరాటంలో ఆయన పాల్గొన్నారని గుర్తు చేశారు. తన జీవిత కాలమంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు.దేశంలో బాపూజీ అని గౌరవం దక్కిన రెండో వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. సమాజానికి ఆయన ఎంతో నేర్పారు. మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిన వ్యక్తి. తెలంగాణ త్యాగశీలుల్లో మొదటి వ్యక్తి' అని బాపూజీని కొనియాడారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన ఆశయాలని ముందుకు తీసుకెళ్తావని కొనియాడారు.కార్యక్రమంలో మంథని మున్సిపల్ మండల్ ప్రచార కమిటీ చైర్మన్ వొడ్నల శ్రీనివాస్.కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, మంథని మున్సిపల్ అధ్యక్షులు పోలు శివ. వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిద శంకర్. సింగల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్. బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోట్ కారి కిషన్ జి, బీసీ సెల్ మంథని మండల అధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్ నాయకులు బండారి ప్రసాద్, చి దురల దామోదర్ రెడ్డి. చంద్రు రాజమల్లు. పరుషవేన మోహన్ యాదవ్. తేజ్ పటేల్, నరెడ్ల కిరణ్, జనగామ సడవాలి, ఐటిపాముల సదానందం, పోగుల సాగర్. అమీర్శెట్టి కుమారస్వామి. బూడిద రాజేందర్, అరెల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వినాయకుని నిమజ్జనం చేయడంలోని రహస్యం



హిందువుల సాంప్రధాయం ప్రకారం చాలా దేవుళ్లను పూజిస్తారు. ఒక్కో పండుగ రోజు ఒక్కో దేవుడి అవతారాన్ని పూజిస్తారు. సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్న తరువాత స్వామికి ఉద్వాసన చెప్పి
ఇంట్లోనే ఉంచుకుంటారు వరలక్ష్మీ వ్రతం తరువాత కూడా అమ్మవారిని పూజల తర్వాత ప్రతిమను ఇంట్లోనే ఉంచుకుంటారు. కాని వినాయక చవితి రోజున గణేషుడిని పూజించి ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుని వినాయకుడి ప్రతిమను నీళ్లలో నిమజ్జనం చేస్తారు. పూజల అనంతరం మిగతా దేవుళ్లను నిమజ్జనం చేయకపోగా ఒక్క గణేషుడిని మాత్రమే ఎందుకు నిమజ్జనం చేస్తారనే సంశయం కలగకమానదు. దీని వెనుక ఉన్న శాస్త్రీయ రహస్యం ఏమిటో పరిశీలిస్తేవినాయక చవితి భాద్రపద మాసంలో వచ్చే పండగ. వర్షాలతో ప్రకృతి అంత పచ్చదనంతో నిండిపోయి కనిపిస్తుంది, వేసవి కాలం పోయి, బీటలు వారిన భూమి వర్షపు జల్లులతో ప్రాణశక్తిని పుంజుకుని పచ్చదనాన్ని వెదజల్లుతుంది. నదులలో నీరు నిండి ఉప్పొంగి ప్రవహిస్తుంటుంది. గణపతి జన్మ నక్షత్రానికి అధిపతి అయిన బుధ గ్రహానికి ఆకుపచ్చనివి అంటే చాలా ఇష్టం. గణపతికి గడ్డిజాతి మొక్కలంటే చాలా ప్రీతి. అందుకే గణపతికి 21 గడ్డిజాతి మొక్కలను సమర్పించి పూజలు చేస్తుంటారు.

**భక్తితో కూడిన అంశాలతో పాటు శాస్త్రీయ కోణం కూడా ఉంది.**

వినాయక చవితి నాడు గణేషుడు భక్తుల పూజలు అందుకొని వారి కోరికలు తీర్చడానికి భూమి పైకి వచ్చిన వినాయకుడిని తిరిగి స్వర్గానికి పంపించడానికి దగ్గరి మార్గం సముద్రమే కావడమే వినాయకుడి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తారని పండితులు చెబుతున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణపతి విగ్రహాన్ని పదవరోజున మేళతాళాలతో జల నిమజ్జనం చేయడంలో వేదాంత రహస్యం ఉన్నదని పండితులు చెబుతున్నారు. పంచ భౌతికమైన ప్రతి పదార్ధం అంటే పంచ భూతాల ( భూమి, నీరు, నిప్పు, గాలి, ఆకాశం) నుంచి జన్మించిన ప్రతి ఒక్క సజీవ, నిర్జీవ పదార్ధాలు మధ్యలో ఎంత వైభవంగా, విలాసవంతంగా జీవితం గడిపినను చివరకు అంతిమంగా మట్టిలో కలిసి పోవాల్సిందే. అయితే ప్రకృతి దైవుడైన మట్టి గణపతికి అంగరంగ వైభవంగా పూజలు చేసి ప్రజలు కోలాహలం, హడావిడి మేళ తాళాలు, నత్యాల మధ్య వినాయకుడిని ఊరేగించి చివరికి నీటిలో నిమజ్జనం చేస్తారు. ఎంత గొప్పగా బతికిన వారైనా చివరికి మట్టిలో కలిసి పోవాల్సిందే అన్న ఒక్క సారాంశంతో వినాయకుడిని నిమజ్జనం చేస్తారు. ఒండ్రుమట్టితో చేసిన వినాయకుడి ప్రతిమను మాత్రమే పూజకు ఉపయోగించడంలో ఒక విశేషముంది. అందుకు కారణం జలాశయాలన్నీ పూడికతో నిండి ఉంటాయి. బంకమట్టి కోసం జలాశయాలలో దిగి మట్టిని తీయడం వల్ల జలాశయాల్లో నీళ్లు తేట పడతాయి. జలాశయాల్లోని మట్టిని తీసి దానితో వినాయక ప్రతిమను చేయడం వల్ల ఆ మట్టిలోని మంచి గుణాలు మన శరీరానికి చేరతాయి. నీటిలో నానిన ఒండ్రుమట్టి మనము తాకితే శరీరానికి చాలా మంచిదని ప్రకృతి వైద్యులు చెబుతున్నారు. గణపతి పూజకోసం మట్టి విగ్రహనికి 21 రకాల పత్రిలను ఉపయోగించడం వెనుక మరో కారణం కూడా ఉంది. ఒండ్రుమట్టిలోను గణపతిని పూజించే ఆకులలోను ఔషధ గుణాలున్నాయి. గణపతి విగ్రహాన్ని పూజించేటప్పుడు విగ్రహాన్ని ఆకులను తాకడం వలన ఔషధితత్వం మనకు చేరుతుంది. విగ్రహాన్ని పూజించిన పత్రాలను ఇంట్లో ఉంచుకోవడం వలన చుట్టు ఉన్న గాలిలోకి ఆ ఔషధ గుణాలు చేరగా ఆ గాలిని మనము పీల్చుకోవడం వలన మనలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తొమ్మిది రోజులు వినాయుడిని పూజించిన తరువాత విగ్రహాన్ని, పత్రిని దగ్గరలో ఉన్న చెరువుల్లో కాని జలాశయాల నీటిలో నిమజ్జనం చేస్తాము. సాధారణంగా వినాయక చవితి నాటికి బాగా వర్షాలు పడతాయి. వాగులు, వంకలు, నదులు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తు ఉంటాయి. ఆ సమయంలో నదులలో మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం వలన వరద ఉధృతి తగ్గే అవకాశం ఉంటుంది. వర్షాకాలంలో ప్రవహించే నీటిలో అధికంగా క్రిమి కీటకాలు ఉంటాయి. గణేష్ నిమజ్జన సమయంలో నీళ్లలో వదిలిన ఆకులతో నీరు పరిశ్రుభ్రంగా క్రిమి రహితంగా మారిపోతుంది. అందుకే వినాయకుడిని పూజించిన తరువాత నీళ్లల్లో నిమజ్జనం చేస్తారు. అయితే కొంతమంది ఆడంబరానికి పెద్ద పీటవేస్తు ప్రతిష్ట కోసం రంగు రంగుల విగ్రహాలను నీటిలో కలపడం వలన నిమజ్జనం వెనుక ఉన్న ఉద్దేశాలను దెబ్బతీస్తున్నాయి. ప్రధానంగా ఈ రోజుల్లో ప్రకృతిని కొలవడం, భక్తితో పూజించడం అన్న లక్ష్యాలను పక్కన పెట్టి ప్రకృతిని నాశనం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రజలు మన పండగలతో ముడిపడి ఉన్న సాంప్రధాయాలు,శాస్త్రీయ కోణాన్ని గ్రహించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రవి కుమార్ సంతోజు భడంగ్ పేట్

## నిమజ్జనానికి సిద్ధమవుచున్న బోజ్జ గణపయ్య



కాప్రా (ప్రశ్న న్యూస్) చర్లపల్లి పరిధిలోని ఈ.సీ. నగర్ కాలనీలో గజానంద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అత్యంత శోభాయమానంగా రంగురంగుల విద్యుత్ దీపాల తోరణాలతో అలంకరించిన మండపంలో కొలువైన బోజ్జ గణపయ్య భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇదిలా ఉండగా నేటితో పదవ రోజు పూజలను ముగించుకొని నిమజ్జనానికి సిద్ధమవుచున్నాడు. ఇక నిమజ్జనానికి మరి కొన్ని గంటలే మిగలడంతో మండపానికి భక్తుల తాకిడి పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. మరి కొన్ని గంటలలో వినాయక నవరాత్రుల కార్యక్రమాలు ముగుస్తుండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గణపయ్యను దర్శించు కోవడానికి మండపంలోకి అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో బి.రేవంత్ కుమార్, వి.నిహాల్ రెడ్డి, యన్.ఉమా మహేశ్వర్ రావ్, బి.గిరీష్ కుమార్, జి.అఖిల్, కె.ప్రణవ్, కె.లోహిత్, అబ్దుల్ ఆదిల్, బి.శ్రీనివాస రావు, వి.రాజేందర్ రెడ్డి, యన్.కోటేశ్వర రావు తదితరులు పాల్గోన్నారు.

## పర్యావరణ హిత టూరిజం అభివృద్ధి చెందాలి

**తిరుపతి** పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి అవుతుందని, తిరుపతి లాంటి నగరంలో పర్యాటక రంగం, ఆతిథ్య రంగానికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, పర్యావరణహితంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళాలని జెసి డికె బాలాజీ, నగరపాలక సంస్థ మేయర్ శిరీష, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సంయుక్తంగా అన్నారు.బుధవారం ఉదయం స్థానిక రామానుజ సర్కిల్ నందు నేడు ప్రపంచ పర్యాటక దినం 2023 పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 2 ఎ రన్ లో మేయర్, జెసి,ఎస్పీ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ మాట్లాడుతూ టూరిజం పైన ఆధారపడి అనేక మంది జీవనం సాగిస్తున్నారని హోటల్స్, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్, ట్రావెల్ ఏజెన్సీలు వంటి వారు టూరిజం పైన ఆధారపడి దీని ద్వారా వారు ఆర్థికనీగా అభివృద్ధి చెందుతున్నారని, అదే విధంగా పర్యాటక ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని అందులో మన తిరుపతి నగరం కూడా పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని అన్నారు.
ఔ ఈ సంవత్సరం పర్యాటక దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం టూరిజం అండ్ గ్రీన్ ఇన్వెస్ట్మెంట్ అని, దీని ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధన కొరకు పర్యావరణాన్ని కాపాడుకుంటూ టూరిజం ను అభివృద్ధి పరచడమని అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నేడు టూరిజం శాఖ ఆద్వర్యంలో నగరంలో 2 కే రన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, టూరిజం ఒక పెద్ద వ్యవస్థ అని దీనిపై ఆధార పడి ఎన్నో ఆర్థిక వ్యవస్థలు ఉన్నాయని మనం టూరిజం ను అభివృద్ధి చేయగలిగితే ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయి అని అన్నారు. తిరుపతి నగరం భారతదేశంలోని నగరాలలో గొప్ప ఆధ్యాత్మిక నగరమని మరియు మంచి పర్యాటక నగరమని, ఈ ప్రాంతానికి వచ్చే టూరిస్టులకు స్నేహ భావంతో సహకారం అందించి వారిని మళ్ళీ మళ్ళీ మన ప్రాంతానికి వచ్చే విధంగా మనం ఆతిధ్యం ఇవ్వాలని అదే విధంగా మన నగరం అందరి టూరిస్టులకు మోడల్ సిటీగా కనిపించేలా ఉండాలని దీనికి ప్రజలందరి సహకారం ఉండాలని అన్నారు. టూరిజం అభివృద్ధిపై అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిన ఏజెన్సీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఎస్.పి మాట్లాడుతూ తిరుపతి ప్రముఖ పుణ్యక్షేత్రం అయినందున లక్షలాది ప్రజలు దైవ దర్శనం కోసం తిరుపతికి వస్తుంటారని తిరుపతి నగరంతో పాటుగా, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో కూడా వివిధ కాన్సెప్ట్ తో పర్యాటక ప్రదేశాలు అభివృద్ధి పరిచితే టూరిజం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉన్నదని అన్నారు.

## రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు వెంటే!

**- "బాబుతో.. నేను" అంటూ పోస్ట్ కార్డులు పంపిన టిడిపి కార్యకర్తలు**

**ఎమ్మిగనూరు** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ చంద్రబాబుపై ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు వెంటే ఉన్నారని టిడిపి నేతలు పేర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలో "బాబుతో... నేను" అంటూ పోస్ట్ కార్డులను ప్రదర్శించి స్థానిక పోస్ట్ ఆఫీస్ నందు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు చంద్రబాబుకు మద్దతుగా పోస్టు కార్డులను పంపించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ... చంద్రబాబుకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక జగన్ అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును జైలుకు పంపారని మండిపడ్డారు. చంద్రబాబు "విజన్" ఉన్న నాయకుడని, జగన్ మాత్రం"రీజన్" లేని నాయకుడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు తన హయాంలో.. నిరుద్యోగ యువతకు ఏడాదికి కనీసం 25 లక్షల ఎంట్రీ ప్యాకేజీ తో.. ఉద్యోగాలు కల్పించడానికి "స్కిల్ డెవలప్ మెంట్" పాలసీని అమలు చేస్తే ..! జగన్ మాత్రం తన పాలనలో డాక్టర్ సుధాకర్ మొదలుకొని అన్ని వర్గాల ప్రజలను దమనకాండ కు పాల్పడుతూ...×"కిల్ డెవలప్ మెంట్" చేశారని ఆరోపించారు. ఇక వైసిపి కి రోజులు దగ్గర పడ్డాయని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా! అని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. అవినీతి మరకలు లేకుండా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పేర్కొన్నారు.
వైసీపీని గద్దె దించేంతవరకు మా పోరాటం ఆగదని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి కురువ సాధికారిక కమిటీ సభ్యులు అడ్వకేట్ కే.టి. మల్లికార్జున, ఎమ్మిగనూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాచాని శివకుమార్, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, జిల్లా తెలుగు మహిళ నాయకురాలు అగ్రహారం పార్వతమ్మ, గోకారమ్మ, ఎరుకల మారెన్న, ఎస్.బి.లక్ష్మన్న, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె.యం.డి. అబ్దుల్ జబ్బార్, మదిరె పీర్ భాష, కడివెళ్ల బడే సాబ్, ఆఫ్ఘాన్ వలి భాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, అల్వాల ప్రసాద్, ఎమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు మల్కాపురం పురుషో త్తం రెడ్డి, మాసుమాన్ దొడ్డి శ్రీనివాసులు, కె. తిమ్మాపురం గ్రామ టిడిపి నాయకులు ఉప్పర వీరేష్, బి. టి.చిన్న హనుమంతు, బోయ రంగన్న, చాకలి శివమణి, మాల మల్లికార్జున, లింగన్న, కందనా తి టిడిపినాయకులుడీలర్లక్ష్మన్న,నందవరంమండలం నాగలదిన్నె సత్యన్న తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రికోట్ల

## విజయ భాస్కర్ రెడ్డి 22వ వర్ధంతి

**గోనెగండ్ల** కోట్ల విజయభాస్కర్ రెడ్డి వర్ధంతి 22 సందర్భంగా బుధవారం నాడు మండల కేంద్రమైన గోనెగండ్ల లోని ముప్పై పడకల హాస్పిటల్ నందు రోగులకు పాలు పండ్లు బ్రెడ్లను కోట్ల అభిమానులు నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ సర్పంచ్ రంగముని, ప్రభాకర్ నాయుడు, బ్రహ్మయ్య ఆచారి,బాబు నాయుడు, రాయుడు, కౌలుటలయ్య నాయుడు, ఎస్ బి యునూస్, జనసేన తాలూకా నాయకుడు గానుగ బాషలు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెద్దాయనగా పిలువబడే కోట్ల విజయ భాస్కర్ రెడ్డి చనిపోయి నేటికి 22సంవత్సరాలు అయినా కూడా ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకొని పార్టీలకు అతీతంగా అభిమానులను సంపాదించుకున్న మచ్చలేని మహానేత ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డిఅని అన్నారు.

రాష్ట్ర దేశ రాజకీయాలలో తనదైన ముద్ర ను వేసిన ఆయన విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి రెండు సార్లు కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసి1955లో మొదటిసారి ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా ఎన్నికై శాసనసభ లో అడుగుపెట్టి ఐదు సార్లు ఎమ్మెల్యే గా, ఆరుసార్లు ఎంపి గా, ఎమ్మెల్సీగా ఎన్నికై కేంద్ర మంత్రిగా,రాష్ట్ర మంత్రిగా చేసి రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చేసి గల్లీ నుండి ఢిల్లీ రాజకీయాలలో చక్రం తిప్పిన మహానియుడని కొనియాడారు.

మారుమూల గ్రామమైన లద్దగిరి లో జన్మించిన ఆయన దేశ రాజకీయాల్లోనే చెరగని ముద్రవేశారని మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ మంత్రివర్గం లో దేశంలోనే నిజాయితీ గల నాయకులలో రెండో స్థానంలో నిలిచిన మహోన్నత వ్యక్తి అని ప్రజల కోసం 1.90 పైసలకు కిలో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధంని అమలు చేసిన నాయకుడు కోట్ల అని,కర్నూలు జిల్లా ప్రజల కోసం ఎల్ ఎల్ సి ఆధునికీకరణ, జిల్లాపరిషత్ స్కూళ్లు,30పడకల హాస్పిటల్స్, రహదారులు నిర్మించి జిల్లా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా చిరంజీవిగా ఉన్నాడని ఆయనకు నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గంజిల్ల పెద్దయ్య,బుడ్డప్ప ,దరగలమాబు,గంజిల్ల సుధాకర్, అక్బర్ వలి,రాము,గంజిల్ల వెంకటేష్,నాయక్ షాషావలి,జనసేన నాయకులు మాలిక్,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.**

**సమర యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజి**

**సంఘము అధ్యక్షులు పాము బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ముకుందం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**

జవహర్ నగర్(ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్యం కోసం తెలంగాణ కోసం జీవిత కాలం పోరాటం చేసిన సమర యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికి ఆదర్శనియమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య నేత రేగొండ ముకుందం కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను జవహర్ నగర్ లోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలి %శ్రీ%దశ



ఉద్యమానికి బాపూజీ నాంది పలికారన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన



అవసరం ఎంతగానో ఉందని వారు తెలిపారు. భాపూజీ సేవలు ఎప్పటికీ మరువలేమని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్, జవహర్ పద్మశాలి సంఘం ప్రతినిధులు కుందారపు పోశయ్య, రుద్ర అంజనేయులు సన్నపురి కృష్ణ బాబా,రంగుల శంకర్ రేగొటి సురేష్, మంద లక్ష్మి నారాయణ, సుంచు సిద్దిరాములు, కుందారపు నర్సింహా, యెల్ల శివరాములు , సీతా మార్కండేయ, పాము భాస్కర్ ,గజ్వేల్ కృష్ణ ,కందగట్ల శ్రీనివాస్, వీరబత్తిని నర్సిములు, ఇప్పలపల్లి కమలాకర్, బొమ్మ రమేష్,సామిలెటి గంగాధర్ ,అర్షణపల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి లో మల్లన్న కృపనింగ్, మర్రికి దక్కెన కిరీటం

## రూ.400 చొప్పున ఇచ్చి భారీగా జన సమీకరణ

మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) నామినేటెడ్ కాదు ప్రత్యక్ష పోరు అంటున్న బిఆరెఎస్ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి.గులాబి బాస్ గతంలోతెలంగాణ రాష్ట్రం లో ఉన్ననూట పదిహేను నియోజకవర్గల అభ్యర్థుల లిస్టును విడుదల చేశారు.అందులో మర్రి రాజశేఖర్ రెడ్డిపేరు లేకపోవడంతో అందరూ ఆశ్చర్యపోయారు.బిఆరెఎస్మల్కాజిగిరి నియోజకవర్గం శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతు రావు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాంగణం లో ఆయన చేసిన కామెంట్స్ రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపింది.పార్టీలో అత్యున్నతమైన హొదాలో ఉన్న హరీష్ రావు పై చేసినకామెంట్స్ ని తప్పు పడుతూమైనంపల్లి హనుమంతు రావు ని సస్పెండ్ వేటు వేశారు. దాని కారణంగా కాలీ అయిన మల్కాజిగిరి నియోజకవర్గం. అభ్యర్థి గా మర్రి రాజశేఖర్ రెడ్డి బరిలో దిగినిన్న భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కిప్రత్యేక ఆకర్షనీయంగా కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు.మంత్రి మాటలకునియోజకవర్గం ప్రజలు మంత్రముగ్ధులు అవ్వడమే కాకుండా ఆయన డ్యాన్స్ చూసి వీలలు వేశారు.ఈ ర్యాలీ లో కంటోన్మెంట్లో నియోజకవర్గం బిఆరెఎస్ కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొనడం విశేషం.అందరిలో ఓ అనుమానం.మంత్రి ఏదిపట్టుకున్న బంగారమే, కానీ ఆ బంగారం అల్లుడికి వర్తిస్తుందా.? తలకిందులు అవుతుందా.?గతంలో ఎంతో ప్రయత్నంచిన అల్లుడ్ని చట్టసభల్లో నిలబెట్టేలేకు పోయారు మంత్రి . ఈసారి కాలమే సమాధానం చెప్పాలా,లేక అదృష్టం వరిస్తుందా.ఏదేమైనా మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో గతంలో మర్రి రాజశేఖర్



రెడ్డి చేసిన ప్రచారం, ప్రజలతో పరిచయం రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లోగెలుపుకు వేదిక అవుతుందా.మరో విషయం ఏమిటంటేప్రస్తుతం మల్కాజిగిరి శాసనసభ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు, సిట్టింగ్ ఎమ్మెల్యే ఐదేళ్లు ప్రజల సమస్యల్ని దూరం చేసి,అయన సొంత నిధులతోమరిన్ని పనులు చేపట్టిన నేత హనుమంతు రావు.రేపు జరగబోయే ఎన్నికలు ఇద్దరి మధ్య గట్టి పోటీ ఉండడం కాయం అంటున్నారు విశ్లేషకులు.సిట్టింగ్ ఎమ్మెల్యేమైనంపల్లి హనుమంతు రావుముక్కు సూటి వ్యవహార మనిషి, బిఆరెఎస్ సినియర్ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి సైలెంట్గో సాహసోపేతమైనగెలుపు శిఖరాన్ని చేరుతారా. ఎవరికి వారు తక్కువేమీ కాదుఅంటున్నారు మల్కాజిగిరి ప్రజలు. నిన్న భారీ ర్యాలీ నిర్వహించిన బిఆరెఎస్ నాయకులు సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ చేసిన అభివృద్ధిగురించి వెల్లడిస్తూ, మల్కాజిగిరి మన ఇలాఖా గెలుపు మనదే అంటున్నారు బిఆరెఎస్ నేతలు. నోటిఫికేషన్రాకముందే మల్కాజిగిరి నియోజకవర్గం లో ఎన్నికల వాతావరణం నెలకొంది అనడానికి ఆట,పాటు, ర్యాలీ తో



ప్రచారంలో దుసుకుపోతున్నారు గులాబీనాయకులు . ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు పాండు యాదవ్,బిఆరెఎస్ సినియర్ నాయకులు ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఒక్కొక్కరికి రూ.400 చొప్పున జన సమీకరణ

అయితే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జన సమీకరణ కోసం భారీగానే ఖర్చు చేశారు బీఆర్ఎస్ నాయకులు. ఒక్కొక్కరికి 400 చొప్పున అడ్డ మీద కూలీలను మహిళలను భారీగా తరలించారు మంత్రి మల్లారెడ్డి అనుచరులు అసలే మైనంపల్లి హనుమంతరావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం మొదటిసారి మీటింగ్ లో కాళీ జనం కనపడితే మంత్రి కేటీఆర్ చెడుగుడు ఆడుకుంటారన్న భయానికి భారీగానే ఖర్చు చేసి జన సమీకరణ చేసుకున్నారు మర్రి రాజశేఖర్ రెడ్డి. మరి ఓట్ల కోసం ఎంతెంతగా ఖర్చు చేస్తారో ఏమో.? గెలవని సీటు కోసం పాపం.

# బోయిన్ పల్లి మార్కెట్లో కర్ఫ్యూ వాతావరణం

- **పదిహేళ్ల పరిషాన్ దూరం**
- **పాపాన్ని కడుగుతున్న త్రిమూర్తులు**
- **మార్కెట్ యార్డులో మూడు తర్వాత పురుగు కాన రావట్లేదు**
- **ఎస్జీఎస్స్, ఏఎంసీ నిర్ణయాలు భావితరాలకు ఫలాలు**
- **దుకాణం ముందు దందా ఆపై మీ గల్లలో వంద, రూల్స్ అతిక్రమిస్తే చినుగ్తది చీటీ**
- **నిన్న మనీకీ బాత్ లో పిఎం నోట, భవిష్యత్తులో రాష్ట్రపతి నోట వినాల్సిందే**
- **దృడసంకలచపంతో దూసుకుపోతున్న ఎస్జీఎస్స్**





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు ఆసియాలోనే నెంబర్ వన్. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "మన్ కి బాత్"లో స్వయంగా తెలంగాణా లో
ఉన్న బోయిన్పల్లి మార్కెట్లో బయో గ్యాస్ కేంద్రం గురించి యావత్తు ఇరవై తొమ్మిది రాష్ట్రంల్లో ఉన్న ప్రజలకు తెలిసే విధంగా కొనియాడారు. అలాంటి బోయిన్పల్లి మార్కెట్ ఆదాయంలో కూడా తన మార్క్ ను రాష్ట్రానికి చూపిస్తూ తెలంగాణ రాష్ట్రం లో ఉన్న నూట తొంభై మూడు మార్కెట్లో బోయిన్పల్లి మార్కెట్ నెంబర్ వన్ మార్కెట్ యార్డు గా గుర్తింపు పొందింది.అలాంటి మార్కెట్కి గడిచిన కొంతకాలం క్రితం గ్రహనం పట్టింది.పట్టిన గ్రహనంతో "175" కమిషన్ ఏజెంట్లు,"33"గ్యేన్ మార్చెంట్స్ "త్రేతాయుగంలో శ్రీరాముని వనవాసం లా అస్తవ్యస్తం మార్కెట్లో బిక్కు బిక్కు మని రోజులు గడిపారు.శ్రీరాముని వనవాసం పద్నాలుగేళ్ల,మాది మూడేళ్లకే నీళ్లు వదిలినట్లు మార్కెట్ యార్డు లో ఏజెంట్ల గుసగుసలు . అలాగే మరో విషయం ఏమిటంటే సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ లో గత కొన్నేళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడం, కమిటీ సభ్యులు ఆవేదన ఎవరు అర్థం చేసుకోకపోవడంతో పదుల సంఖ్యలో రోడ్డున్న పడ్డ ఏజెంట్లు, మరికొందరు షాపులు అమ్ముకునే అధికారం లేకపోయినా తునమో తనమో కి, అప్పుల బాధ భరించలేక విక్రయించినట్లు విశ్వసనీయ సమాచారం.ఈ నేల నాల్గో తారీఖున కొలువు తీరిన సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్, పాలకమండలి చైర్ పర్సన్ రాగిరి హారిక, బోయిన్పల్లి మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి ఎం వెంకన్న.ఈ ముగ్గురి కలయికలో మార్కెట్ యార్డు అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది అనడానికి అనుమానం లేదు.అసలు బ్యూరో క్రాట్స్ వల్లే దేశాభివృద్ధి జరుగుతుంది, అలాంటిది బోయిన్పల్లి మార్కెట్కి "గట్స్" ఉన్న అధికారి వస్తే ఏ శాఖైనా ఇట్టే మంచికి పునాది వేస్తూ అభివృద్ధి కి చిరునామా గా మారుతారు.నిజమంటే నిజమే సికింద్రాబాద్ బోయిన్పల్లి మార్కెట్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకో కుండా,తాగుబోతులకు యార్డు అడ్డగా మారకుండా, అనుమానితులు ఎవ్వరైనా ఉంటే వారిపై ఉపేక్షించ కుండా చర్యలు చేపట్టడానికి వెనుకాడడం లేదు అధికారులు . మార్కెట్లో మధ్యాహ్నం రెండు గంటల తర్వాత పలుచగా జనసంచారం, మూడు గంటలు తర్వాత జనం లేక బోసిపోయిన మూగ రథచక్రాలు.ఖాలీ పార్కింగ్ స్థలాలు, కేటాయించిన షాపుల ముందు కూరగాయలు తప్ప చూద్దాం అన్న కానరాని మనుష్యులు.ఇంత గొప్ప మార్పుకు కారణం కేవలంస్పెషల్ గ్రేడ్ అధికారి ఎం.వెంకన్నకే సొంతం అంటున్నారు మార్కెట్ వర్గాలు . నిన్న నాలుగు గంటలు తర్వాత బోయిన్పల్లి మార్కెట్లో ఏ రోడ్డు చూసిన కర్ఫ్యూ విధించినట్లు ఖాళీ రోడ్లు దర్శనం ఇస్తున్నాయి.నెల గడవకు ముందే పరిస్థితి ఇలా ఉంటే భవిష్యత్తు ఊహించుకుంటుంటేనే సమస్యలు లేని మార్కెట్ కళ్ల ముందు కన్పిస్తుందని అంటున్నారు

కమిషన్ ఏజెంట్లు.ఏది ఏమైనా "సలాం రాకీ బాయ్"అంటున్నారు మరికొందరు. కార్యదర్శి వివరణ: అంతర్గత విషయాలను బహిర్గతం చేయడం సరైన విధానం కాదు. మార్కెట్ బాగోగులు చూసుకోవడమే నా బాధ్యత, ముఖ్యంగా యార్డు అభివృద్ధి జరగడానికి పాలకమండలి చైర్ పర్సన్ రాగిరి హారిక, సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ సహాయ సహకారంతో సమస్యలు లేని మార్కెట్ యార్డు లో అభివృద్ధి అనే "బీజం నాటమని" మార్కెట్ సెక్రటరీ ఎం.వెంకన్న వెల్లడించారు.ఇక ముందు ఎలాంటి సమస్యలు లేని మార్కెట్ బోయిన్పల్లి మార్కెట్ యార్డు గా పూర్వవైభవం సంతరించుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫ్లెక్సీల కొరకు నిజాంబాద్ పోనవసరం లేదు

### మన అందుబాటులోనే ఫ్లెక్సీ ప్రింటింగ్



ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర వినోద్ శ్రీ వేంకటేశ్వర ఫ్లెక్సీ ప్రింటింగ్ మిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంతు రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజు లా చేతుల మీదుగా ప్రారంభించారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ మిషను సామాన్య ప్రజలకు అందుబాటులోకి సామాన్య రేట్లకు ప్రింటింగ్ చేసి ఇచ్చి అందుబాటులోకి తీసుకొచ్చారని మీరు అడిగిన తక్కువ టైంలో ఫ్లెక్సీని అందమైన డిజైన్లలో తయారు చేసి ప్రింటింగ్ చేసి ఇవ్వబడును సరసమైన ధరలకు ప్రజలందరికి అందించబడును అవసరమనుకుంటే హోమ్ డెలివరీ చార్జీలు చెల్లిస్తే మీ ఇంటికి అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లసారిక హనుమంతు రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, సొసైటి చైర్మన్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పితా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ధర్పల్లి(ప్రశ్నా న్యూస్)నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించిన పద్మశాలి సంఘం నాయకులుఆచార కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాత్మ గాంధీ బాపూజీ ఎలా అయ్యాడో అదే రకంగా తెలంగాణ బాపూజీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తోలి ఉద్యమకారులు, జయంతి వేడుకలను దర్పల్లి మండల ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ సేవలు మరువలేమని వారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా ప్రకటించడం జరిగినదనీ వారన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ధర్పల్లి ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజు, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, పద్మశాలి సంగం అధ్యక్షుడు లోలం జగదీష్, రూరల్ కాంసెన్సీ అధ్యక్షుడు తన్నీరు వాసు, మండల అధ్యక్షుడు చిలక రాజు, పట్టణ అధ్యక్షుడు మరిపెద్ది రాజు,పాము నారాయణ, దాసరి చిన్న గంగాధర్, కొండ శ్రీనివాస్, రవి, గంగాధర్, చిలుక నరేష్, తదితరులు పాల్గొన్నారు

## ఊర చెరువులో చేప పిల్లల్ని విడుదల చేసిన ధర్పల్లి ఎంపీపీ



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల ఊర చెరువులో గంగపుత్రులకు ఉచితంగా చేపల పిల్లల్ని పంపిణీ చేసిన ధర్పల్లి ఎంపీపీ.రాష్ట్ర మత్స్యశాఖ రాష్ట్ర ప్రణాళిక ద్వారా 2023 .24 సంవత్సరం గాను తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా 100% రాయితీ పై చెరువులో చేప పిల్లల విడుదలచేసారు చిన్న చేప పిల్లల్ని ముఖ్య అతిథి ధర్పల్లి ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్ చేతుల మీదుగా 1,74 వేల చేప పిల్లలను ధర్పల్లి ఊర చెరువులో విడుదల చేసి గంగపుత్రులకు జీవనోపాధి కల్పించే మార్గం చూపెట్టారుతెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్న కెసిఆర్ ను మళ్లీ మూడోసారి కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మనకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందులో కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, గృహలక్ష్మి, దళిత బంధు, ఇంకా చెప్పలేనన్ని పథకాలు చేపడుతూ రాష్ట్ర ప్రజలందరినీ తన గుండెలో దాచుకొని పరిపాలన సాగిస్తున్న కేసీఆర్ను మళ్ళీ మూడోసారి ముఖ్యమంత్రి గా బాజిరెడ్డి గోవర్ధన్ ను కూడా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా తెచ్చుకుందామని ఆమె అన్నారుఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజు, ఉప సర్పంచ్ భారత రాణి, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, సీతయ్ పేట్ సర్పంచ్ లొక్కిడి విజయ రాములు,టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హనుమంత్ రెడ్డి, తండా సర్పంచ్ లిబియా నాయక్స్ గంగ పుత్రులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి సిద్దమవుచున్న బోజ్జ గణపయ్య



భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) భడంగ్ పేట్ పరిధిలోని శ్రీసాయిబాలాజీ హొమ్స్ పేస్-2 కాలనీలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అత్యంత శో భ ా య ం వ ా న ం గా రంగురంగుల విధ్యుత్ దీపాల తోరణాలతో అలంకరించిన మండపంలో కొలువైన బోజ్జ గణపయ్య భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇదిలా ఉండగా నేటితో పదవ రోజు పూజలను ముగించుకున్న బోజ్జ గణపయ్య నిమజ్జనానికి సిద్దమవుచున్నాడు. ఇక నిమజ్జనానికి మరి కొన్ని గంటలే మిగలడంతో మండపానికి భక్తుల తాకిడి పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. మరి కొన్ని గంటలలో వినాయక నవరాత్రుల కార్యక్రమాలు ముగుస్తుండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గణపయ్యను దర్శించు కోవడానికి మండపంలోకి అనుమతిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పవన్ కుమార్, రాజ్ కుమార్ మెహర్ నాథ్, ఉదయ్ కుమార్. మనోహర్, రామేశ్వర్ రెడ్డి. నారాయణరెడ్డి. శ్రీహరి. లక్ష్మినారాయణ, రాములు, ప్రశాంత్ కుమార్ ప్రవీన్ కుమార్, సాయికుమార్, విష్ణు, జైపాల్, భరత్, గణేష్, ధేవిదాస్, సంపత్, హేమంత్. విశాల్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో స్వచ్ఛంధంగా బంద్

**మిర్యాలగూడ** నల్గొండ జిల్లా మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని జిల్లా సాధనసమితి ఆధ్వర్యంలో బంద్ స్వచ్ఛందంగా కొనసాగుతుంది. బందులో పాల్గొంటున్న అఖిల పక్ష పార్టీ నాయకులు, వ్యాపారవేతలు పట్టణ ప్రముఖులు.మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని నినాదాలతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.అన్ని వనరులు, వాణిజ్య సంపద ఉన్న మిర్యాలగూడను ఎందుకు జిల్లాగా ప్రకటించట్లేదని పట్టణ వాసులు ప్రశ్నించారు.ఆసియా ఖండంలోనే అతిపెద్ద సంఖ్యలో బియ్యం పరిశ్రమలు, సిమెంటు పరిశ్రమలు కలిగి ఉన్న ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తీబిఇ బస్ స్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు.పార్టీలకు అతీతంగా నాయకులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. ప్రభుత్వం మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించే వరకు వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు

# సనత్ నగర్ నియోజక వర్గంలో రూ.1400 కోట్లతో అభివృద్ధి

**హైదరాబాద్ :** సనత్ నగర్ నియోజకవర్గంలో రూ. 1400 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం రాత్రి బేగంపేట డివిజన్ పాటి గడ్డలో రూ.5.90 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.1400 కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు.పాటిగడ్డ ప్రాంతంలో ముస్లింలు, హిందువులు రెండు కళ్ళు లాంటివారని వారందరికీ మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి ఎలాంటి సమస్య లేకుండా చేసినట్లు మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాటిగడ్డ ప్రాంతంలో నిరుపేదల గృహాలను మరమ్మతులు చేసి ఇస్తామని అందుకు రూ.10 కోట్లు నిధులను వెచిచించనున్నట్లు మంత్రి తలసాని అన్నారు.ఈ ప్రాంత నాయకులతో ఇళ్లను పరిశీలించినట్లు చేపారు. అట్టి కార్యక్రమం కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను నిరుపేదలకు 15వేలకే అందిస్తామని, ప్రయివేట్ ఫంక్షన్ హాళ్లకు 1 లక్ష రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని కానీ 15000 లకే అందజేస్తామని అన్నారు. అందుకు కుర్చీలు, వంట సామాగ్రి పూర్తిగా ఉచితంగా అందజేయడం జరుగుతుంది. కేవలం కూరగాయలు బియ్యం నూనెలు తెచ్చుకొని ఫంక్షన్లు జరుపుకోవాలని మంత్రి అన్నారు. పాటిగడ్డలో స్థల ప్రభావం వలన ఫంక్షన్ హాలు సకాలంలో నిర్మించుకోలేకపోయామని స్థలం ఆర్ అండ్ బి నుండి రోడ్లు భవనాల శాఖ జిహెచ్ఎంసికి మార్పు చేయడం కోసం ముఖ్యమంత్రిని కోరగానే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారని అందుకు నిధులను కేటీఆర్ ను అడగాలని మంజూరు చేశారని జిహెచ్ఎంసి ద్వారా తక్కువ కాలంలో ఫంక్షన్ హాల్ నిర్మించి ఇచ్చినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.జూబ్లీహిల్స్ ఐటి ప్రాంతంలో సిసి రోడ్లు నిర్మిస్తున్నప్పటికీ పేదల నివసించే కాలనీలో కూడా సిసి రోడ్లు వేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని, ఒక యాభై ఏళ్లల్లో జరగని అభివృద్ధి 9 నెలల జరిగిందని బీదలు ధైర్యంగా బతకాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అందుకు కేసిఆర్ పేదల పక్షపాతం అయినందున పేదలు ఆడపిల్లలకు వివాహం కోసం తల్లిదండ్రులకు ఇబ్బంది కాకూడదని ఉద్దేశ్యంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సాయంతో పెళ్లి ఫంక్షన్ కేసిఆర్ గారే చేస్తున్నారని అన్నారు. ఈ ఫంక్షన్ హాల్ 17మీటర్ల విస్తీర్ణంలో నిర్మించడం జరిగింది ఒకటవ అంతస్తులో భోజన వసతి రెండో అంతస్తులు పెళ్లి కార్యక్రమాలు గ్రౌండ్ ఫ్లోర్ లో పార్కింగ్ ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఎస్సీ అనిల్ రాజ్, డిప్యూటీ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కేసులు బూటకం

**మదనపల్లె** చంద్రబాబు నాయుడు పై సిఐడి వారు పెట్టిన కేసులు భూటకమన్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసునని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆరోపించారు. నేడు మదనపల్లె టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలేదీక్షలు 14వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో నేతలు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొమ్మలపాటి యశ్వశ్విరాజ్, దొమ్మలపాటి చాణక్యతేజ, భవానీ ప్రసాద్, శ్రీనివాసులు, మేకల రెడ్డిశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగానే చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయించారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో సిఐడి అధికారులు జగన్మోహన్ రెడ్డికి అమ్ముడు పోయారని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు

# నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**మదనపల్లె** నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా ఎస్పీ క్రిష్ణారావు తెలిపారు. బుధవారం మదనపల్లె పట్టణంలోని పోలీస్టేషన్లను ఎస్పీ అకస్మిక తనిఖీ చేశారు. వన్ టౌన్ పోలీసు స్టేషన్ నందు ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అసాంఘిక కార్యకలాపాల నివారణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అంగళ్లు ఘటనకు సంబంధించి కేసు దర్యాప్తులో ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడును రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి రిమాండ్ కు పంపించాడని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు.తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు రిమాండ్ కు నిరసనగా కాకినాడ సిటీ మాజీ శాసనసభ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలజీ చెరువు సెంటర్ నందు 13 వ రోజు కాకతీయ అసోసియేషన్ (కమ్మ సోదరులు) ఒక నియంతపై పోరాటం కోసం చంద్రబాబుకు తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వనమాడి కొండబాబు నలుపు కండువాలు వేసి దీక్షను ప్రారంభపచేశారు. జనసేన ఖంఅ సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కరెడ్ల గోవింద్, సోదే ముసలయ్య, బండారు మురళి మరియు జనసేన శ్రేణులు దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమంప చేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల, నియంత్రత్వంతో రాష్ట్రాన్ని పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో, దాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్ని చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించాడని, నియంతకు బుద్ధి చెప్పటానికి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారని, జగన్ రెడ్డి బనాయించిన అక్రమ కేసులు నుండి తెలుగు రాష్ట్రాల ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని, వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ప్రజా పరిపాలన అందించడం, వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని అన్నారు.

# అంగన్వాడీ అందోళన ఉదృతం

**కాకినాడ** అంగన్వాడీల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి గృహ నిర్బంధాలను, ముందస్తు అరెస్టులను, అంచివేతకు పాల్పడడాన్నీ వ్యతిరేకిస్తూ సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాకినాడ, అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వరరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.జ్యోతి మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వం తెలంగాణా కంటే అదనంగా చెల్లిస్తానన్న హామీ అమలు చేయమని శాంతియుత ఆందోళన చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చట్టాన్ని అంగన్వాడీలకు అమలు చేయమని అడిగితే పోలీసుల ద్వారా అరెస్టులు చేయించిందని, ఐదేళ్ల నుండి పెండింగ్ పెట్టిన టిఏ బిల్లులను చెల్లించమని కోరితే గృహనిర్బంధానికి పాల్పడిందని విమర్శించారు.

అణిచివేత ద్వారా, నిర్బందాల ద్వారా పరిపాలన సాగించాలని జగన్ను ప్రభుత్వం భావిస్తుందని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు. అంగన్వాడీలకు పోలీసులు, అరెస్టులు, కేసులు కొత్తేమీకాదని, గత ప్రభుత్వాలు ఇలాంటివి ప్రయోగించే అధికారాన్ని కోల్పోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలని జగన్ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు, నిత్యావసర సరుకుల ధరలు పెంచుతున్న జగన్ ప్రభుత్వానికి అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కనీసజ్ఞానం లేదా అని ప్రశ్నించారు. పోరాడేతత్వం కలిగిన అంగన్వాడీలతో దురుసుగా వ్యవహరించి జగన్ తనరాజకీయ భవిష్యత్తును కోల్పోవాల్సి వస్తుందని గుర్తించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో మొత్తం కార్మికవర్గం అంగన్వాడీ పోరాటాలకు అండగా నిలుస్తుందని తెలిపారు.

# భార్యా మామలపై అల్లుడి దాడి

**అన్నమయ్య** భార్యా, మామ పై అల్లుడు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలో నేటి ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. ములకలచెరువు మండలం రాజుగారిపల్లెకు చెందిన చంద్రశేఖర్ కుమార్తె అపూర్వ అదే గ్రామానికి చెందిన దేవరాజును ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల చంద్రశేఖర్ కు టమోటాలలో వచ్చిన రెండు లక్షల రూపాయలను అల్లుడు దేవరాజు చోరీ చేసి వాడుకున్నాడని అతని అత్త ఆరోపించింది. ఈ విషయమై అతడిని అడుగగా తమ కుమార్తెను కొట్టడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నేటి ఉదయం పొలం నుంచి ఇంటికి వెళ్తున్న అపూర్వ, అడ్డు వచ్చిన ఆమె తండ్రి పై దేవరాజు కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి పరారీ అయ్యాడు. గాయపడిన వారిని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

# ప్రధాని మోడి చిత్రపాటానికి పాలాభిషేకం

**మదనపల్లె** గ్రామీణ స్థాయి విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టారని బిజెపి రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ తెలిపారు. నేడు మదనపల్లె పట్టణంలోని చిత్తూరు బస్టాండు నందు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్లంపల్లి ప్రశాంత్, బండి ఆనంద్, జర్మనీ రాజు, భగవాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లాడుతూ దేశంలో దాదాపు 84 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా కేవలం మన రాష్ట్రానికే ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిన ఘనత ప్రధానికి దక్కుతుందని చెప్పారు.

# కేసిఆర్ తోనే సమగ్రాభివృద్ధి

- కాంగ్రెస్,బీజేపీ వి మోసపు మాటలు
- వాళ్ళు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ ఇవ్వరు..
- ఇక్కడ మాత్రం అన్ని ఇస్తారట
- ఓట్లు డబ్బాల పడ్డాక మొహం చాటేసే రకాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...మోస పోతే గోస పడతాం
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ** బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కాల్, మెండోరా మండలాల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మంగళవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు డప్పు చప్పుళ్లతో,మహిళలు మంగళ హారతులతో అఖండ స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం ముప్కాల్ మండల కేంద్రంలో 1.95 కోట్లతో ముప్కాల్ నుండి మెండోరా వరకు బిటి రోడ్ రిన్వల్ పనుల శంకుస్థాపన, మెండోరా మండలం సొన్ పెట్ గ్రామంలో సొన్ పెట్ నుండి అప్రోచ్ రోడ్ కాకతీయ కెనాల్ బ్రిడ్జ్ వరకు 35 లక్షల వ్యయం,మెండోరా మండలం దూదిగాం గ్రామంలో సర్వీస్ రోడ్ ఔఊ 44 నుండి శివాజీ విగ్రహం వరకు 55 లక్షల వ్యయంతో,దూదిగాం నుండి మేండోరా వరకు వయా కాకతీయ కెనాల్ 1.30 కోట్ల వ్యయంతో,పోచంపాడ్ గ్రామంలో 1.30 కోట్లతో ఔఊ 44 నుండి నాఖీఖు డ్యామ్ వరకు సెంట్రల్ లైటింగ్ పనుల శంకుస్థాపన,మెండోరా మండలం వెల్కటూర్ గ్రామంలో వెల్కటూర్ నుండి వెల్కటూర్ తండా వరకు బిటి రోడ్ రిన్వల్ 1.60 కోట్ల వ్యయంతో, వెల్కటూర్ వద్ద స్లాబ్ కల్వర్టు నిర్మాణం (ఔఊ 16 నూ ఔఊ7 వయా రేంజర్ల,దోన్కల్ రోడ్) 2.50 కోట్ల వ్యయంతో, మెండోరా మండలం సావేల్ గ్రామంలో స్లాబ్ కల్వర్టు నిర్మాణం (ఔఊ 16 నూ ఔఊ7 వయా రేంజర్ల,దోన్కల్ రోడ్) 80 లక్షల వ్యయంతో,మేండోరా మండల కేంద్రంలో స్లాబ్ కల్వర్టు నిర్మాణం మేండోరా దూదిగాం రోడ్డు పై 80 లక్షల వ్యయంతో,మెండోరా మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు,మరియు సెంట్రల్ లైటింగ్,డ్రైన్స్ పొడిగింపు పనులు 2.00 కోట్లతో ,మెండోరా శుక్రవారం దేవి టెంపుల్ రోడ్ రూ.1 కోటి వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేశారు.కేసిఆర్ తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమయ్యింది మంత్రి వేముల స్పష్టం చేశారు. వేల కోట్లతో బాల్కొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. కొత్తగా ఏర్పడిన ముప్కాల్, మెండోరా మండలాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు. ఇక అగ్రాసు పాట లెక్క హామీలు ఇస్తున్న కాంగ్రెస్ ను,ఓట్లు వేసుకున్నాక మొహం చాటేసేబీజేపీ ని ప్రజలు నమ్మొద్దని అన్నారు. వాళ్ళు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ ఇవ్వరు..ఇక్కడ మాత్రం అన్ని ఇస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని దుయ్యబట్టారు. ఓట్లు అయితే డబ్బాల పడనీ, తర్వాత చూద్దాం అనే రకాలని అన్నారు. వారి మభ్యపెట్టే హామీలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ,మోస పోతే గోస పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు నడుం బిగించాలి

**విజయవాడ** టికెట్లపై ప్రతి ఒక్కరూ తన నిర్ణయాల ను స్వాగతించాలని సీఎం జగన్ పార్టీ నేతలలను కోరా రు. టికెట్ రాని వాళ్లకు మరో అవకాశం ఇస్తామని హామీ ఇచ్చా రు.ఇక గేర్ మార్చాల్సిన టైం వచ్చిందని పార్టీ నేతలకు సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు. సీఎం జగన్ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీ లు, నియో జకవర్గ ఇన్ ఛార్జీలతో సమావేశం అయ్యా రు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రాంతీ య సమన్వ యకర్తలు కూడా పాల్గొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంపై సీఎం జగన్ సమీక్షించారు.ఈ సమావేశంలో సీఎం జగన్ మాట్లాడు తూ ఇప్ప టి వరకూ మనం చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు ఇకపై చేసే కార్యక్రమా లు మరొక ఎత్తు అన్నారు. వచ్చే 6 నెలలు ఎలా పనిచేస్తామన్నది చాలా ముఖ్యం అన్నారు.175కి 175 స్థానాలు గెలుచు కోవడం పాజిబుల్ అవుతుందన్నా రు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థి తులు ఉన్నాయ న్న సీఎం జగన్... ఒంటిరిగా పోటీ చేయలేక ప్రతిపక్షా లు పొత్తులకు వెళ్తున్నాయన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కోడకండ్ల మండలం రామేశ్వరం గ్రామ కాంగ్రెస్ నాయకులు

**వరంగల్** పాలకుర్తి నియోజకవర్గం కోడకండ్ల మండలం రామేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాశి రామచంద్ర స్వామి, యువజన నాయకులు గుండె సతీష్, ఉద్గురి శ్రీనివాస్, తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు నాయక్, మాజీ సర్పంచ్ లాలు నాయక్, మండల ూ సెల్ ఉపాధ్యక్షుడు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెషన్

- పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడుతున్న కొత్త మనోహర్ రెడ్డి
- డీసీసీ అధ్యక్షులు నర్సింహారెడ్డి

**రంగారెడ్డి** కాంగ్రెస్ లో టికెట్లు అమ్ముకుంటున్నారంటూ రాష్ట్ర స్థాయి నేతలపై నిరాధార ఆరోపణలు చేస్తూ, బహిరంగ ప్రకటనలు చేస్తూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కొత్త మనోహర్ రెడ్డి పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరించిన కొత్త మనోహర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రస్థాయి నాయకుల పేర్లు ప్రస్తావిస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు. ముఖ్య నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడమే కాకుండా, పార్టీ సీనియర్ల పేర్లు ప్రస్తావించడం సరైంది కాదు. ఏదైనా సమస్య ఉంటే ఏఐసీసీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రేగారితో, ఏఐసీసీ పెద్దలతో మాట్లాడుకోవాలి. కానీ మీడియాలో బహిరంగ ప్రకటన చేస్తే పార్టీ కఠిన చర్యలు తీసుకుంటుందని డీసీసీ అధ్యక్షులు నర్సింహారెడ్డి అన్నారు.

## మహిళను కాపాడిన

# ఏలూరు 3 టౌన్ పోలీస్ సిబ్బంది



**ఏలూరు** ఏలూరు శివారులోని వట్లూరు రైల్వే ట్రాక్ పై ఒక యువకుడు తన భార్యను బ్లేడ్ తో దాడి చేస్తున్నట్లు గా ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందింది. వెంటనే హెడ్ కానిస్టేబుల్ కె ఏడుకొండలు, హెడ్ కానిస్టేబుల్, ఐ.శ్రీనివాసరావు కానిస్టేబుల్ 3 కె రమేష్ లు రైల్వే ట్రాక్ పైకి వెళ్లి చాకచక్యంగా భర్త చేతుల్లో నుంచి భార్య ను రక్షించారు. పోలీస్ సిబ్బంది ధైర్య సాహసాలను గురించి తెలుసుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి బుధవారం జు సదరు సిబ్బంది చేసిన ధైర్యసహసాలకు గుర్తింపుగా క్యాష్ రివార్డ్ ను అందజేసి పోలీసుల యొక్క పేరు ప్రతిష్టలను నిలబెట్టి నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, , ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ద్వారా నిఘా

- నిమజ్జనం ప్రశాంతంగా సాగేలా అదనపు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు



**రాచకొండ** నిమజ్జనం ప్రశాంతంగా సాగేలా అదనపు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ అన్నారు.రాచకొండ పరిధిలో జరుగనున్న గణేష్ నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయవలసిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ మీడియా సమక్షంలో తెలియజేశారు. వినాయక చవితి మూడు కమిషనరేట్ల పరిధిలో పెద్ద పండుగ అని, నగర వ్యాప్తంగా గతఏడాది కంటే ఏడాది రికార్డు స్థాయిలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారని అన్నారు. గణేష్ నిమజ్జనానికి అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, వినాయక చవితి ఉత్సవాల కోసం నెలరోజుల ముందు నుండే మా సిబ్బందిని సన్నద్ధం చేశామని పేర్కొన్నారు.ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని రోడ్ వర్క్స్, ఎలక్ట్రికల్ వర్క్స్ అన్ని పూర్తి చేశామని, విద్యుత్ కనెక్షన్స్ విషయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించామన్నారు. గణేష్ మండప నిర్వహణ చేసే వారితో మీటింగ్ ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకున్నామని అన్నారు. గత సంవత్సరం రాచకొండ కమిషనర్ పరిధిలో 9000 విగ్రహాలు ప్రతిష్టిస్తే ఈ సారి 11000 పైచిలుకు విగ్రహాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. నిమజ్జనం ఏర్పాట్లు, రూట్ మ్యాప్ సిద్ధం చేయడం కోసం సులభంగా ఉంటుందనే ఉద్దేశంతో వినాయక విగ్రహాలను ప్రతిష్టించడానికి ముందు ఈసారి నిర్వహకులతో ఇంటిమేషన్ ఫామ్ తీసుకున్నామని, ఇంటిమేషన్ ఫామ్ తీసుకోవడం వల్ల ఎన్ని విగ్రహాలు ప్రతిష్టించారు, ఎన్ని రోజులకు , ఎక్కడ నిమజ్జనం చేస్తున్నారనే విషయంలో క్లారిటీ ఉంటుందని తెలిపారు. లోకల్ గా ఉండే ఛాలెంజ్ లను దృష్టిలో ఉంచుకొని ఈసారి అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నామని, అన్ని చెరువులను సందర్శించి ఇప్పటికే క్రేన్లను ఏర్పాటు చేశామని, పెద్ద పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేశారు కాబట్టి వాటిని లిఫ్ట్ చేయడానికి ప్రత్యేకంగా మొబైల్ క్రేన్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. క్రేన్ ఆపరేటర్ విధిగా ఎనిమిది గంటలు డ్యూటీలో ఉండాలని ప్రణాళికను సిద్ధం చేశామని, రెండు క్రేన్లకు కలిపి అదనంగా మరో క్రేన్ ఆపరేటర్ని నియమించామని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నిమజ్జనం ఏర్పాట్లు చేస్తున్నామని, 56 చెరువుల వద్ద ఇప్పటికే నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ప్రతి విగ్రహానికి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పెద్ద విగ్రహాలకు ఒక కానిస్టేబుల్ హోంగార్డుతో భద్రత ఏర్పాటు చేసామని, మొత్తం కమిషనరేట్ పరిధిలో 228 పికెట్ ఏరియాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. భక్తులకు సమస్యలు లేకుండా, నిమజ్జనం సమయంలో మొబైల్ టాయిలెట్స్, అంబులెన్స్ లతో పాటు మెడికల్ టీంలు ఏర్పాటు చేశామని, ఆర్టీసీ నుండి మెకానికులను , అదనంగా డ్రైవర్లను కూడా అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులు, దొంగతనాలను అరికట్టడానికి మరియు మహిళా భద్రత కోసం రూట్ టాప్, షీ టీమ్స్, మఫ్టీ పోలీస్ లతో డేగ కన్నుతో భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. మద్యం సేవించి నిమజ్జనం కోసం రావద్దని ప్రజలను అభ్యర్థించారు.

నిమజ్జనం సందర్భంగా నిఘా కోసం సుమారుగా 3600 సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని, ఉప్పల్, నేరేడ్మెట్, ఎల్బీ నగర్ లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం కోసం 6,000 మంది పోలీస్ సిబ్బందిని భద్రత విధుల్లో నియమించామని, మరో 1000 మంది అదనపు సిబ్బందిని కూడా జిల్లాల నుంచి రప్పించామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా కమిషనరేట్ పరిధిలో కొన్ని ఏరియాలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, ప్రజలు వాహన దారులు గమనించాలని సూచించారు. చివరగా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరగడానికి పోలీసులకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# మత ఘర్షణలకు ఒవైసీ, బీజేపీ కారణం

**- మధు యాష్కి**

**హైదరాబాద్** రాష్ట్రంలో జరిగే మత ఘర్షణలకు అసదుద్దిన్ ఓవైసీ, బీజేపే కారణమని టీపీసీసీ నేత మధు యాష్కి ఆరోపించారు. అసుదూద్దిన్ ఒవైసీ తండ్రి సలవుద్దిన్ , బీజేపీ నేత అలే నరేంద్ర లు కాదా . దేశంలో మత విద్వేషాలను రెచ్చగిట్టేందిది వీళ్లిద్దరు. కాళేశ్వరంలో 49 వేల కోట్ల అవినీతి జరిగిందని కాగ్ చెబుతుంది.

కాంగ్రెస్ పార్టీ అంటే నిజాయితీ , నిబద్ధత. విభజన చట్టంలో హైదరాబాద్ రాజధాని. కొండా లక్షణ్ బాపూజీ బిక్ష తో మీరు పార్టీ పెట్టుకున్నారు. మీరు కనీసం కొండ లక్ష్మణ్ బాపూజీ నివాళులు అర్పించలేదని అయన విమర్శించారు. కేటీఆర్ మీ సతీమణి ఎక్కడి నుండి వచ్చింది. 2 లక్షల ఉద్యోగాల కల్పనకు క్యాలెండర్ విడుదల చేస్తాం. నిరుద్యోగ భృతి ఉంటుంది. రాహుల్ గాంధీ వరంగల్ సభలో పెట్టినట్టు 2 లక్షల రుణమాఫీ కూడా ఉంటుందని అయన అన్నారు.

# ఓవైసీ వ్యాఖ్యాలు బీజేపీకి ఉపయోగపడుతున్నాయి

**హైదరాబాద్** విజయభేరి బహిరంగ సభ లో ఆరు గ్యారంటీ స్కీమ్స్ సోనియా గాంధీ ప్రకటించారు. మహాలక్ష్మి ద్వారా మహిళలకు 2500 ,ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం. క్వింటలు ధాన్యానికి 500 రూపాయలు. భూమిలేని రైతు కూలీలకు 12 వేలు. యువతకి 5 లక్షల గ్యారంటీ కార్డు. ప్రతి మండలంలో అంతర్జాతీయ స్కూల్ వుంటుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చే యూత ద్వారా 4000 పెన్షన్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్లలో ఉచిత విద్యుత్, మేము అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లోపు ఈ ఆరు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేస్తామని అన్నారు. వీటిని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ నేతలు గ్యారంటీ కార్డు ఇస్తారు.రిసిఫ్ట్ తీసుకుంటారు. వీటిని పడేయద్దు.

అందరు 3 నెలలపాటు జాగ్రత్తగా కాపాడుకోవాలి. బిక్లరేషన్ లు అన్ని మేనిఫెస్టో లో పెడుతున్నాం..వాటిని అమలు చేస్తాం. అద్భుత సంపద ,వనరులు తెలంగాణ లో ఉన్నాయి. బడ్జెట్ పై మేధావులతో అనేక లెక్కలు వేసిన తరువాతనే ఆరు గ్యారంటీ స్కీమ్స్ ప్రకటించాం. రాహుల్ గాంధీ దేశానికి గొప్ప నాయకుడు..లౌకికవాది. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన నాయకుడు. సెక్యులర్ నాయకుడు ని ఛాలెంజ్ చేసే అసుదుద్దిన్ వ్యాఖ్యలు బీజేపీ కి ఉపయోగపడుతున్నాయని అయన అన్నారు.

# అధిష్టానంపై జంగ్

ఎందుకు జాప్యం జరుగుతుందో అంతుచిక్కడం లేదు” అని ఒకరిద్దరు నేతలు అన్నట్లు తెలిసింది. అధిష్ఠానం స్పందన కోసం రెండు, మూడు రోజులు వేచి చూడాలని, ఆ తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. కాగా, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రకాశ్ జావడేకర్‌తో ఒకరిద్దరు సీనియర్ నేతలు మంగళవారం సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై కొద్దిసేపు చర్చించారు. వారి ఆవేదనను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళతానని ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం.

### వెనుక ఆంతర్యం ఏమిటో.?

అధినాయకత్వం వైఖరి స్పష్టం కాకపోవడంతో అసంతృప్త సీనియర్లు వరుస భేటీలు నిర్వహించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ప్రధాని మోదీ మరో వారం రోజుల్లో రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో కమలం పార్టీలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, వరుస సమావేశాల్లో అసంతృప్త సీనియర్లు చర్చిస్తున్న అంశాలకు అధినాయకత్వం సానుకూలంగా స్పందించే అవకాశం లేదని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీంతో వారు ఇంకెన్ని రోజులు వేచిచూస్తారు.? ఆ తర్వాత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు.? అన్న అంశాలు ఆసక్తికరంగా మారాయి.

### ఈటలకు విజయశాంతి కౌంటర్‌గా ట్వీట్

రాజకీయాల్లో హత్యలు ఉండవని ఆత్మహత్యలే ఉంటాయని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలకు మాజీ ఎంపీ విజయశాంతి కౌంటర్ ఇచ్చారు. పరోక్షంగా ఈటల పేరు ప్రస్తావిస్తూ అది నిజమని వ్యాఖ్యానించారు. ఎప్పుడైనా కొన్ని కారణాల వల్ల పార్టీ ప్రయోజనాలు హత్యకు గురైనప్పుడు కార్యకర్తలు ఆత్మవిశ్వాసం కోల్పోవద్దన్నారు. రాజకీయంగా పార్టీ ప్రయోజనాల హత్యలే ఉంటున్నప్పుడు, అవి కార్యకర్తలకు ఆత్మహత్యాసదృశ్యంగా గోచరిస్తున్నప్పుడు, వారికి ఏమి దిశానిర్దేశం చేయాలో కూడా ఆ నేతలే చెప్పాలని ఆమె ట్వీట్ చేశారు. కాగా విజయశాంతి చేసిన ట్వీట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# పిటిషన్ అక్టోబరు 3కి వాయిదా

అనంతరం మరో బెంచ్‌కు కేసును బదిలీచేస్తామని తెలిపిన సీజేఐ విచారణను మంగళవారానికి వాయిదా వేశారు. అక్టోబరు 3న అన్ని విషయాలను వింటామని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టుకు నేటి నుంచి వారం సెలవుల నేపథ్యంలో మంగళవారానికి వాయిదా వేశారు. మిలాద్ ఉన్ నబీ, గాంధీ జయంతి నేపథ్యంలో అక్టోబరు 2 వరకూ సెలవులు ఉన్నాయి. దీంతో మంగళవారమే చంద్రబాబు పిటిషన్‌పై విచారణ జరగనుంది.అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. విచారణ వాయిదా పడటంతో పిటిషన్‌పై కోర్టు నిర్ణయం వెలువడే వరకు చంద్రబాబు జైల్లో ఉండాల్సిందే. అంతేకాదు, ఆయన రిమాండ్‌ను కూడా ఏసీబీ కోర్టు వచ్చే నెల 5 వరకు పొడిగించింది. కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును చంద్రబాబు తరఫున లాయర్లు సవాల్ చేస్తూ సుప్రీంలో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో శనివారం స్పెషల్ లీవ్ పిటీషన్‌ను లాయర్ గుంటూరు ప్రమోద్ కుమార్ దాఖలు చేశారు. దర్యాప్తు తుది దశలో ఉన్నందున జోక్యం చేసుకోలేమంటూ గత శుక్రవారం క్వాష్ పిటీషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే. సెక్షన్ 482 కింద దాఖలైన వ్యాజ్యంపై మినీ ట్రయల్ నిర్వహించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. సీమెన్స్‌కు సిఫారసులతో నిధుల విడుదల దుర్వినియోగమని, ఇది అస్పష్టమైన వ్యవహారమని పేర్కొంది. నిపుణులతో చర్చించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. దీంతో 17 (ఏ) చంద్రబాబుకు వర్తిస్తుందని సుప్రీం కోర్టులో ఆయన తరఫు లాయర్లు దాఖలు చేసిన పిటీషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుగుతోంది.

# కాంగ్రెస్‌లో కాక రేపుతున్న బీసీ నినాదం

కాంగ్రెస్ బీసీ నాయకులు పట్టు పడుచున్నారు. ప్రతిసారి గెలుపు గుర్రాల పేరుతో బీసీ నేతలకు అన్యాయం చేస్తున్నారని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి అభ్యర్థుల ప్రకటనకు ముందుగానే బిసి నేతలు అధిష్టానానికి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇప్పటికే ఈ అంశంపై గాంధీభవన్ వేదికగా ఓసారి బీసీ నేతలంతా సమావేశం అయ్యారు. తాజాగా ఢిల్లీలో అగ్రనేతలను కలిసేందుకు సిద్ధమయ్యారు.

పొలిటికల్ అఫైర్స్ కమిటీలోను ఇదే విషయమై చర్చించి ప్రతి పార్లమెంట్ పరిధిలో రెండు సీట్లు కేటాయించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇప్పటికే బీసీ నేతలు బలంగా ఉన్న 40 నియోజక వర్గాల జాబితాను తయారు చేశారు. జనగామ నియోజక వర్గంలో పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యను కాదని కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. హుస్నాబాద్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎల్బీనగర్ సీటు పై మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, నల్గొండ అసెంబ్లీ సీటుపై చెరుకు సుధాకర్ వంటి వారు ఆశలు పెట్టుకున్నారు. ఈ సీట్లు చేజారిపోకుండా ముందుగానే బీసీ నేతలు ఢిల్లీ వెళ్ళి లాబియింగ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు.

# రెండు కీలక బిల్లులకు ఆమోదం

మంది విద్యార్థులకు మేలు జరిగింది. నాడు-నేడు కింద 56 వేల స్కూళ్లను బాగుచేశారు. నాణ్యమైన చదువు అందిచడమే లక్ష్యంగా మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్ వంటివి మన విద్యారంగాన్ని మార్చాయన్నారు. విద్య తల్లిదండ్రులకు భారం కాకూడదని సీఎం జగన్ ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. దీని వల్ల పేదవాళ్లకు కూడా విద్య చేరువైందన్నారు.ఏపీ శాసన సభలో రెండు కీలక బిల్లులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశ పెట్టారు.

ఈక్రమంలోనే కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ బిల్లు, ఏపీ అప్రోప్రియేషన్ బిల్లులకు ఆమోదం లభించింది. 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు నుంచి ఎవరైతే కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్నారో వారందరినీ రెగ్యులరైజ్ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని మంత్రి బుగ్గన తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులను కూడా ప్రభుత్వంలోకి తీసుకున్నామని చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయాలు సీఎం జగన్ కమిట్మెంట్ కి నిదర్శనం అని పేర్కొన్నారు. చాలాసార్లు ఆలోచించి అందరి ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకునే ఉద్యోగుల విషయంలో ఈ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి బుగ్గన వెల్లడించారు. గత కొన్నేళ్లుగా ఉన్న పెన్షన్ స్కీమ్ ను అధ్యయనం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మనదే మెరుగైన స్కీమ్ అని, ప్రభుత్వ ఉద్యోగులను చంద్రబాబు పట్టించుకోలేదని చెప్పారు.

జీపీఎస్ తో ప్రభుత్వం రూ.2500 కోట్ల అదనపు భారం పడుతోందని ఆశా వర్కర్లకు గతంలో రూ.3 వేల మాత్రమే ఇచ్చేవారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆశా వర్కర్ల జీతాలను రూ.10 వేలకు పెంచామన్నారు. అలాగే 108 డ్రైవర్లకు జీతాలు పెంచామని తెలిపారు. హామీ ఇచ్చిన మేరకు ప్రతి విభాగానికి మేలు చేకూర్చామన్నారు. ఉద్యోగుల జీతాల గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని పోలీసులకు వీక్లీ ఆఫ్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# దేశ రాజకీయాల్లో చంద్రబాబు బిగ్ పర్సనాలిటీ

చంద్రబాబు విషయంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు కరెక్ట్ కాదన్న ఆయన కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు అంటూ రేవంత్ రెడ్డి టార్గెట్ చేశారు. చంద్రబాబు అరెస్టు కేవలం ఏపీకి సంబంధించింది కాదు, దేశ రాజకీయాలకు సంబంధించిన విషయమని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఓట్లు కావాలి కానీ వారి నిరసన వద్దా అంటూ ప్రశ్నించిన వాళ్ల నిరసన అడ్డుకుంటే మూతి పళ్ళు రాలగొడతారు అంటూ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు విషయంలో నిరసన వ్యక్తం చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు . ఏదైనా అనే ముందు హైదరాబాద్ రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని అనే విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకుంటే మంచిదని రేవంత్ రెడ్డి హితవు పలికారు.

చంద్రబాబు దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన నాయకుడని, ఆయన అరెస్టు కేవలం ఏపీకే ఎలా పరిమితమవుతుందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఐటి ఉద్యోగులు శాంతియుతంగా నిరసన తెలిపితే మీకు వచ్చిన నష్టమేమిటో చెప్పాలంటూ ప్రశ్నించిన రేవంత్ రెడ్డి, దేశ రాజకీయాలలో చంద్రబాబు బిగ్ పర్సనాలిటీ అంటూ కితాబిచ్చారు. చంద్రబాబు లాంటి అనుభవం ఉన్న నేతలను వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కే వారంటీ లేదు, ప్రజలకు గ్యారెంటీలు ఇస్తరా.?

లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేసి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాళేశ్వరం నీటితో సిరిసిల్లలో నీటి ఎద్దడి పరిష్కారమైందన్నారు. గంభీరావుపేటలోని కేజీ టు పీజీ క్యాంపస్ విద్యార్థులతో ఇంగ్లిషులో మాట్లాడడం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వారెంటీ అయిపోయిందని, దానిని చెట్టబుట్టలో వేశారని అన్నారు. వారంటీ లేని వాళ్లు గ్యారెంటీ ఇచ్చేందుకు రాష్ట్రానికి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ తన 65 ఏళ్ల కాలంలో నీళ్లు, కరెంటు, పింఛన్లు ఇవ్వలేకపోయిందని, పేదలకు ఏ రూపంలోనూ సహాయం చేయలేదన్నారు. పని చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఓ ఆరు పనులు జరుగుతాయని కేటీఆర్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 1. రైతులు కరెంటు కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. 2. నీటి కోసం ట్యాంకర్ల ముందు ప్రజలు పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. 3. ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడాలన్నారు. 4.ప్రతి సంవత్సరం సీఎం మారతారని సటైర్ వేశారు. 5 గ్రామ పంచాయతీలు కుగ్రామాలుగా మారుతాయన్నారు. 6. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో ఉండదని అన్నారు. ఏదో ఒకటి చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు.జిల్లాలో తన పర్యటనలు తక్కువ అయ్యాయని ఎవరూ తిట్టుకోవద్దని కేటీఆర్ కోరారు. రైతులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో గొప్పగొప్ప ఆలోచనలు చేశారని అన్నారు. జనాన్ని గందరగోళానికి గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని అన్నారు. వారంటీ లేని ఆ పార్టీ గ్యారంటీలు ఇస్తే ప్రజలు నమ్ముతారా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచేందుకు తాను మందు పోయనని, పైసలు ఇవ్వనని, ఇలా చెప్పే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల దేశ చరిత్రలో రైతుల ఖాతాల్లో 73 వేల కోట్ల రూపాయలు వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చెప్పారు. రైతు బీమా కింద చనిపోయిన రైతు కుటుంబానికి రూ.5 లక్షలు అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ రాజస్థాన్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లో 4,000 పింఛన్లు ఇవ్వడం లేదని, కానీ తెలంగాణలో అధికారంలోకి వస్తే రూ.4,000 పింఛన్లు ఇస్తామంటూ ఈ వాగ్ధానాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. తాను ఏ పనీ చేయలేదని సిరిసిల్లలోని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, నిధులన్నీ సిరిసిల్లకు తీసుకువెళ్తున్నానని తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కొంత మంది నాయకు డబ్బులు వెదజల్లేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే డబ్బు తీసుకుని బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలని పిలుపునిచ్చారు.

# అత్యాచారాలు, హత్యలపై ఎందుకు స్పందించడం లేదు?

బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఏపీలో ఆడబిడ్డల అదృశ్యం గురించి మాట్లాడగానే హాహాకారాలు చేసిన పాలక పక్షం, మహిళా కమిషన్ రాష్ట్రంలో నమోదవుతున్న అత్యాచారాలు, హత్యలపై ఎందుకు మౌనం వహిస్తోందని నిలదీశారు. ఈ దురాగతాలపై స్పందించాల్సిన బాధ్యత లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాలో ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థిని దారుణహత్యకు గురైతే ముఖ్యమంత్రిగానీ, హోమ్ శాఖ మంత్రిగానీ, మహిళా కమిషన్ చీఫ్ ఎందుకు స్పందించటం లేదో కచ్చితంగా చెప్పాలని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అనుమానాస్పద మృతి అంటూ పోలీసు అధికారులు హత్య తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయని పేర్కొన్నారు. ఆ బాలిక తల్లితండ్రుల ఆవేదనను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా లోతుగెడ్డలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం ఘటన కూడా తనను కలచి వేసిందని పవన్ కల్యాణ్ తెలిపారు. మైనర్లే ఈ ఘాతుకానికి పాల్పడ్డారంటే రాష్ట్రంలో ఆడ బిడ్డలకు రక్షణ, శాంతి భద్రతల స్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆడ బిడ్డలకు, మహిళలకు రక్షణ కరవైంది అనే మాట వాస్తవం అని వివరించారు. మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించకుండా పోలీసుల చేతులు కూడా పాలక పక్షం కట్టేస్తోందని ఆరోపించారు. దిశ చట్టాలు చేశాం, దిశ పోలీస్ స్టేషన్లు పెట్టాం అనే పాలకుల ప్రకటనలు ఏ మాత్రం రక్షణ ఇవ్వడం లేదని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వానికి మహిళల రక్షణపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు అని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలంటూ చెప్పుకొచ్చారు.

# నేరుగా రంగంలోకి ప్రధాని

ప్రారంభోత్సవాలు చేస్తారు. 3.15 నిమిషాల నుంచి 4.15 వరకు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో బీజేపీ నిర్వహించే సమరభేరి బహిరంగ సభలో పాల్గొంటారు.

### అసెంబ్లీ బరిలో ఎంపీలు

అక్టోబర్ 3 నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తారు మోదీ. నిజామాబాద్‌లో రోడ్ షో, ఆ తర్వాత భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు ప్రధాని. నిజామాబాద్ సభ నుంచి తెలంగాణ రాజకీయాలకు మోదీ దిశానిర్దేశం చేయనున్నారు. ఇదిలా ఉంటే భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వ్యూహాత్మకంగా కేంద్ర మంత్రులు, ఎంపీలను అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దింపుతోంది. తెలంగాణలోనూ ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఎంపీలను అసెంబ్లీ బరిలోకి దించాలని నిర్ణయించారు. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, బాపూరావు తో పాటుగా బీజేపీలో జాతీయస్థాయిలో ఉన్న మురళీధర్ రావు, డీకే అరుణ, వెదిరె శ్రీరాం తదితరులను అసెంబ్లీ బరిలో దింపే అవకాశం ఉంది. తద్వారా ఈ నేతలు తమ సీటుతో పాటు చుట్టుపక్కల స్థానాలను కూడా ప్రభావితం చేసి గెలిపిస్తారని పార్టీ భావిస్తోంది.

### ముఖ్య నేతల సభలు

అక్టోబర్ 5న బీజేపీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. సమావేశానికి రాష్ట్ర పదాధికారులు, జిల్లా ఇంచార్జ్‌లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ పాయింట్ ఇన్‌చార్జిలు, కన్వీనర్లు హాజరుకానున్నారు. ఇప్పటికే వీరందరికి ఆహ్వానం వెళ్లింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల సమాయత్తంపై టీబీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ప్రకాశ్ జవదేకర్, తరుణ్‌చుగ్, సమక్షంలో సుదీర్ఘ చర్చ జరగనుంది. అక్టోబర్ ప్రథమార్ధంలోనే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో, దసరా తరువాతకేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ నేషనల్ చీఫ్ నడ్డా నూ వరుసగా సభలు నిర్వహించేందుకు తెలంగాణ బీజేపీ కార్యాచరణ సిద్దం చేస్తోంది.

# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ గా శివంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ గా శివంత్ రెడ్డిని నియమించారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు బుధవారం శివంత్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివంత్ రెడ్డి మాట్లాడుతూ తనను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన మాట్లాడుతూ వినయోగదరులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండటానికి సమాచారం అందచేయడం, విషయపరిజ్ఞానం కలిపించడం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ద్వారా జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఎవరి సమస్యను వారు పరిష్కరించుకునే విధంగా అవగాహన కలిపించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. ఈరోజు నిత్యావసర వస్తువుల మరియు ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారు, అలాంటి వారిపై కూడా మేము ఉక్కుపాదం మోపి, వినియోగదారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను మనస్సాక్షిగా నిర్వహిస్తామన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావుకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా ఎన్ సీఆర్ సీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ఛైర్మన్ గా నియమించబడిన శివంత్ రెడ్డికి పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

# రాజేంద్రనగర్‌లో నిమజ్జనం

## – సీనీ పరిశీలన

**రంగారెడ్డి** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుగుతున్నాయని సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు.దాదాపు1,700కు పైగా గణపతి విగ్రహాలు నిమజ్జనం అయ్యాయన్నారు.రాజేంద్రనగర్లోని పత్తికుంట చెరువు వద్ద జరుగుతున్న గణనాథుల నిమజ్జనాన్ని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులతో కలిసి పరిశీలించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. చెరువులు, పాండ్స్ వద్ద ప్రత్యేకమైన రెయిలింగ్ ఏర్పాటు చేశామన్నారు.

# సనాతన ధర్మం పాఠాలు రద్దు

**చెన్నై :** సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. సనాతన ధర్మం సామాజిక న్యాయానికి విరుద్ధమని, దానిని పూర్తిగా నిర్మూలించాలంటూ ఆయన వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది మలేరియా, డెంగ్యూ లాంటిది, కాబట్టి దీనిని నిర్మూలించాలి, వ్యతిరేకించకూడదు అంటూ మాట్లాడారు. ఆ సమయంలో మంత్రి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మంత్రి ఉదయనిధిపై దేశంలోని హిందూ సంఘాలు, బీజేపీతో పాటు పలు పార్టీలు తీవ్రంగా మండిపడ్డాయి.ఇదిలా ఉండగా.. స్టాలిన్ సర్కారు మరో సంచలన నిర్ణయానికి రెడీ అయినట్లు తెలుస్తోంది. స్కూల్ పాఠ్యాంశాల నుంచి సనాతన ధర్మం పాఠం తొలగించాలని నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. దీని గురించి తమిళనాడు విద్యాశాఖ మంత్రి మహేష్‌ను ప్రశ్నించగా.. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తున్నామంటూ మంత్రి కవర్ చేశారు. ఈ విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది. సనాతన ధర్మం పాఠాలు తొలగిస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హిందూ సంఘాలు, బీజేపీ హెచ్చరిస్తున్నాయి.

# ఎరువులపై మంత్రి నిరంజన్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ :** వానాకాలం పంటల పరిస్థితి, రబీ సాగుకు సన్నద్ధం, రుణమాఫీ అమలు, ఆయిల్ ఫామ్ సాగుపై సచివాలయంలోని మంత్రి క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వానాకాలంలో 65 లక్షల ఎకరాల్లో సాగైన వరి.. ఇప్పటి వరకు ఇది అత్యధికం అని ఆయన తెలిపారు. తెలంగాణ చరిత్రలో ఇది ఒక రికార్డ్.. ఒక్క నాగర్ కర్నూలు జిల్లాలో గతంకన్నా ఈ వానాకాలం 24 వేల ఎకరాల్లో పెరిగిన వరి సాగు.. సిద్దిపేట, సంగారెడ్డి, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, మహబూబ్ నగర్, వనపర్తి, రంగారెడ్డి జిల్లాలలో గతంకన్నా వరిసాగు పెరిగింది అని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.మరోవైపు యాసంగి సాగుకు సన్నద్ధం చేయాలని అధికారులకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచనలు చేశారు. గత ఏడాది యాసంగిలో 74 లక్షల ఎకరాల్లో సాగు.. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం.. ఈ వానాకాలంలో ఇప్పటి వరకు కోటి 26 లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంటలు పండగా.. మరో 12 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు.. ఇక, ఆయిల్ ఫామ్ లక్ష 93 వేల ఎకరాలకు చేరింది అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు అందుబాటులో ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది.ఈ యాసంగికి రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు ఉంటాయని మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. సుమారు 75 నుండి 80 లక్షల ఎకరాల్లో రబీ పంటలు సాగవుతాయని ఆయన అంచనా వేశారు. రబీ పంటల సాగుకోసం అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయింపు.. రబీ సాగు కోసం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని కేంద్రానికి నివేదిక ఇచ్చినట్లు పేర్కొన్నారు.. అలాగే 9.2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. గత యాసంగి కన్నా సాగు పెరిగే అవకాశం ఉన్నందున తెలంగాణ ప్రభుత్వం కోరిన మేరకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్రానికి లేఖ రాశామన్నారు.. ఇప్పటి వరకు 21 లక్షల 34 వేల 949 రైతులకు చెందిన రూ.11,812.14 కోట్లు రుణమాఫీ చేశాం..అయితే, రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది.. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బ్యాంకు ఖాతా మూతపడడం కారణంగా కానీ, సాంకేతిక కారణాలతో కానీ, బ్యాంకుల నుంచి తిరిగి వెళ్లిన రుణమాఫీ నగదు కానీ, లేదా మరే కారణం వలన తిరిగి వెళ్లిన అందరి రైతుల రుణమాఫీ చేస్తామన్నారు. రుణమాఫీపై సందేహాలున్న రైతులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులను సంప్రదించాలి.. రుణమాఫీ సందేహాల నివృత్తి కొరకు రాష్ట్రస్థాయిలో 040 23243667 నంబరులో సంప్రదించగలరు.. ఇప్పటి వరకు పెండింగులో ఉన్న రైతుభీమా క్లెయిములన్నీ వేగంగా పూర్తిచేయాలని అధికారులకు నిరంజన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# జగన్ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు

**విజయవాడ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రానికి గౌరవం సంపాదించే పరిస్థితి లేదు అని సీపీఎం నేత బీవీ రాఘవులు అన్నారు. బీజేపీకి జై కొడుతూ రాష్ట్ర ప్రయోజనాలను విస్మరిస్తున్నారు ఆయన ఆరోపించారు. బీజేపీని భుజాన మోస్తున్నారు.. వివిధ విధానాలపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోంది.. రాష్ట్రాల హక్కులను కాల రాస్తోంది.. స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్రం నిర్ణయించింది.. చాలా రాష్ట్రాలు దీన్ని వ్యతిరేకించినా జగన్ మాత్రం దాన్ని అమలు చేస్తున్నారు.. రాజకీయ నేతలను భయపెట్టి జైలులో పెట్టి పాలన చేస్తున్నారు.. వామ పక్ష పార్టీలు ప్రజా ఉద్యమాలను కూడా జగన్ అణిచివేస్తున్నాడు అంటూ బీవీ రాఘవులు అన్నాడు.రాష్ట్రంలో శాసనసభ ఉందా లేదా అని అనుమానం కలుగుతుంది అని సీపీఎం నేత బీవీ రాఘవులు ప్రశ్నించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టులో బీజేపీ కుట్ర.. జగన్ కక్షసాధింపు ఉన్నాయి.. ఎన్నికలలో ప్రయోజనాలు ఆశించే, చంద్రబాబును అరెస్ట్ చేశారు.. ప్రత్యర్థులను అరెస్ట్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తే ప్రయోజనం కలుగుతుందని జగన్ భావిస్తున్నారు అని ఆయన మండిపడ్డారు. జగన్ కూడా జైలు జీవితం అనుభవించిన వారే.. ప్రతిపక్షాలను అణిచివేయడం వల్ల ఉపయోగం ఉండదు అంటూ బీవీ రాఘవులు తెలిపారు. ఇలాంటి ఆలోచనను జగన్ మార్చుకుంటే మంచిది అని ఆయన సూచించారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయించాలని తెలిపారు. జగన్ ను ప్రజలు గమనిస్తున్నారు అంటూ బీవీ రాఘవులు అన్నారు.

# సత్యమేవ జయతే....

**రాజమండ్రి :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉండగా.. ఆయనకు మద్దతుగా.. ఆయనపై అక్రమ కేసులు పెట్టారంటూ టీడీపీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. ఇక, ఈ కార్యక్రమాల్లో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కూడా పాల్గొంటున్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో మహిళలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు భువనేశ్వరి.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబు తప్పు చెయ్యలేదు కనకనే ఇంతమంది మహిళలు ఇక్కడికి వచ్చారన్నారు.

అధికారులకు కూడా బాబుగారు తప్పు చెయ్యలేదని తెలిసి ఎటువంటి ప్రశ్నలు అడగలేకపోయారన్న ఆమె.. ఏమీ తెలియని నాకు ఒక కంపెనీ భాద్యత అప్పగించారు.. చంద్రబాబుకి మహిళలపై నమ్మకం ఉందన్నారు.అయితే, పెద్దాయన (చంద్రబాబు)ను హింసిస్తే, మహిళలు ఊరుకోరు అని హింసించారు భువనేశ్వరి.. అన్ని వర్గాల మహిళలు చంద్రబాబుపై చూపుతున్న అభిమానాన్ని మరచిపోలేం.. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేయి, చేయి కలిపి ముందుకు వెళ్దాం అని పిలుపునిచ్చారు.

ఆధారాల్లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారని.. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎలాంటి విచారణ లేకుండా ఆయన్ను నిర్భంధించారంటూ మండిపడ్డారు.. చంద్రబాబు ఏం తప్పు చేశారో ఇప్పటికీ నిరూపించలేకపోయారని దుయ్యబట్టారు.. ఇక, సేవ్ డెమోక్రసి, సత్యమేవ జయతే అంటూ రిలే నిరాహార దీక్షలో మహిళలతో నినాదాలు చేయించారు నారా భువనేశ్వరి.

# నిధుల దుర్వినియోగంపై షోకాజ్ నోటీసు ?

## – జీవన్ రెడ్డి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

**జగిత్యాల** జాబితాపూర్ గ్రామంలో వివిధ పనుల్లో జరిగిన 11 లక్షల 8 వేల 148 రూపాయల దుర్వినియోగంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం విచారణ చేపట్టారు. పీఆర్ విభాగం అధికారులు చేపట్టిన విచారణంలో 11 లక్షల 8 వేల 148 రూపాయల పనులపై అబ్యాంతరాలను వ్యక్తం చేశారు.

ఇదే నివేదికను కలెక్టర్ కు సమర్పించగా 15 రోజుల్లోగా దుర్వినియోగమైన నిధులను పంచాయతీ ఖాతాలో జమచేయాలని లేకుంటే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోరదంటూ కలెక్టర్ ఆ గ్రామ సర్పంచ్ కు షోకాజ్ నోటీసు జారిచేసినట్లు తెలిసింది

## వహీదా రెహమాన్‌కు
# బాలయ్య అభినందనలు

బాలీవుడ్ లెజెండరీ నటి, డ్యాన్సర్ వహీదా రెహమాన్ కు దాదా సాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా పలువురు సెలబ్రెటీలు వహీదా రెహమాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా నటసింహం నందమూరి బాలకృష్ణ వహీదాకు అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేశాడు. 'పాత్ర ఏదైనా పరకాయం ప్రవేశం చేసి, అత్యంత సహజంగా అభినయించే దిగ్గజ నటి వహీదా రెహమన్. ఆవిడ నాన్నగారి జయసింహా సినిమాలో అద్భుతమైన పాత్ర పోషించారు. ఈ పురస్కారం వరించడం ఆనందదాయకం' అని వెల్లడించాడు. ఇక ఈ ఏడాదికి గాను వహీదా రెహమాన్‌కు ఈ అవార్డు దక్కినట్లు కేంద్ర సమాచారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్తెలిపారు. భారతీయ చలనచిత్ర రంగానికి చేసిన కృషికి గుర్తుగా ఆమెకు ఈ అవార్డును బహూకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. వహీదా రెహమాన్ వయసు 85 ఏళ్లు. 69వ జాతీయ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమంలో వహీదాకు ఫాల్కే అవార్డును అందజేయనున్నారు. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు కమిటీలోని అయిదుగురు సభ్యులు వహీదా రెహమాన్ పేరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్యాసా, కాగజ్ కే ఫూల్, చౌదవి కా చాంద్, సాహెబ్ బీవీ ఔర్ గులామ్, గైడ్, ఖామోషి, ఢిల్లీ 6 వంటి చిత్రాలతో వహీదా రెహమాన్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరిసారిగా కమల్ హాసన్ విశ్వరూపం, స్కేటర్ గర్ల్ సినిమాలో వహీదా అతిథి పాత్రలో మెరిసింది.

## ఆ వార్తలు
# పూర్తిగా అబద్ధం

హీరోయిన్ నిత్యామీనన్‌ను ఓ తమిళ నటుడు వేధించాడని వస్తున్న వార్తలను ఆమె తీవ్రంగా ఖండించింది. 'ఆ వార్తలన్నీ అవాస్తవం. నేను ఏ ఇంటర్వ్యూలోనూ అలా చెప్పలేదు. ఈ రూమర్ క్రియేట్ చేసింది ఎవరో నాకు చెప్పండి.. ఇలాంటి పిచ్చి వార్తలను క్రియేట్ చేసేవారికి నేను ఫుల్ స్టాప్ పెట్టాలని అనుకుంటున్నాను. జర్నలిజంలో ఓ వర్గం ఇలా ఈ స్థాయికి దిగజారింది.. ఇంత కంటే కాస్త మంచి పనులు చేయండని నేను కోరుతున్నాను' అని నిత్యా మీనన్ పోస్ట్ వేసింది. అంతేకాకుండా దొంగదొరికాడంటూ ఆ ఫేక్ వార్తలు సృష్టించిన వారి పోస్ట్‌లను ట్వీట్‌లో వేసింది.





## మహేష్‌బాబు
# తొలిసారిగా రిస్క్

### రాజమౌళి డైరెక్షన్‌లో సినిమాకు ప్లాన్..?

రిస్కు తీసుకోవడానికి పెద్దగా ఇష్టపడని మహేష్ బాబు ఇప్పుడు అదే చేయాలని ఫిక్స్ అయిపోతున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఈయన నెక్స్ట్ సినిమా రాజమౌళితో ఉందని ప్రపంచం మొత్తానికి తెలుసు. కానీ అలా కాకుండా రాజమౌళి కంటే ముందే మరో సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఈ వార్త విని మహేష్ అభిమానులు సంతోషపడుతున్నారు. మరోవైపు కన్ఫ్యూజ్ కూడా అవుతున్నారు. ఇంతకీ రాజమౌళి సినిమా ఉందా లేదంటే మరోసారి వాయిదా పడిందా అనే అనుమానాలు కూడా వస్తున్నాయి. అయితే అందులో ఎలాంటి డౌట్స్ అవసరం లేదు. సినిమా ఖచ్చితంగా ఉంటుంది.. అందులోనూ రాజమౌళి నెక్స్ట్ సినిమా అయితే మహేష్ బాబు తోనే ఉంటుంది.. కాకపోతే మహేష్ బాబు నెక్స్ట్ సినిమా రాజమౌళితో ఉంటుందా లేదా అనేది మాత్రం ఇప్పుడు కాస్త అనుమానంగా మారింది. ప్రస్తుతం గుంటూరు కారం సినిమాతో బిజీగా ఉన్నాడు మహేష్ బాబు. ఈ సినిమా షూటింగ్ డిసెంబర్ నాటికి పూర్తి కానుంది. అంటే జనవరి నుంచి రాజమౌళి సినిమా మొదలయ్యే వరకు మహేష్ ఖాళీగానే ఉంటాడు. దాంతో ఆ గ్యాప్ లో ఏం చేయాలో తెలియక మరో సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నాడు సూపర్ స్టార్. వినడానికి ఇది కాస్త విచిత్రంగా అనిపించిన ఇదే నిజం. ఎందుకంటే రాజమౌళి సినిమా అంటే కనీసం మూడు నాలుగేళ్లు పడుతుంది. ఎంత లేదన్న 2026 వరకు మహేష్ మళ్ళీ సినిమా చేయడు. అందుకోసమే అంత గ్యాప్ ఇవ్వకుండా ఆ లోపే మరో సినిమా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాడు సూపర్ స్టార్. దీనికోసమే దర్శకుల వేట కూడా మొదలైంది. ఇందులో అనిల్ రావిపూడి అందరికంటే ముందున్నాడు. గతంలో సరిలేరు నీకెవరు అంటూ మహేష్ బాబుతో అదిరిపోయే బ్లాక్ బస్టర్ ఇచ్చాడు ఈ దర్శకుడు. దానికి తోడు సినిమాను చాలా తక్కువ టైంలో తీస్తాడు అనే పేరు కూడా ఉంది. పైగా మినిమం గ్యారెంటీ కూడా. అందుకే అనిల్ వైపు అడుగులు వేస్తున్నాడు మహేష్ బాబు. అక్టోబర్ తర్వాత ఈ దర్శకుడు ఖాళీ. అనిల్ సుంకర ఈ సినిమాను నిర్మించబోతున్నట్టు తెలుస్తోంది. అన్ని కుదిరితే జనవరి నుంచి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆగస్టు నాటికి విడుదల చేయాలి అనేది దర్శక నిర్మాతల ప్లాన్. నిజానికి డిసెంబర్ నుంచి రాజమౌళి వర్క్ షాప్ మొదలుపెట్టాలి అనుకున్నాడు.. కానీ స్క్రిప్ట్ పరంగా ఇంకా డిస్కషన్స్ నడుస్తుండడంతో ప్రీ ప్రొడక్షన్ కు ఇంకా టైం తీసుకునేలా ఉంది. దాంతో మహేష్ బాబుకు ఫ్రీ టైం ఎక్కువగా దొరికింది. ఆ గ్యాప్ ను అనిల్ రావిపూడి సినిమాతో పూడ్చాలని చూస్తున్నాడు. అలా చేస్తే మరో సినిమా ఎక్కువ చేసినట్టు ఉంటుంది.. గ్యాప్ ఎక్కువగా వచ్చినా ఆ ఫీల్ కూడా ఉండదు. ఒకవేళ ఈ ప్లాన్ వర్కవుట్ అయితే సంక్రాంతి గుంటూరు కారం.. ఆగస్టు నాటికి అనిల్ రావిపూడి సినిమాలు విడుదల కానున్నాయి. ఈ ఊహ వినడానికి చాలా బాగుంది. ఇదే నిజమైతే మహేష్ బాబు అభిమానులకు అంతకంటే పెద్ద పండుగ ఇంకోటి ఉండదు.

## ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న
# ముంబై డైరీస్ 26/11వెబ్ సిరీస్.2




అమెజాన్ ప్రైమ్‌లో వచ్చిన ముంబై డైరీస్ 26/11వెబ్ సిరీస్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నవంబర్ 26, 2008లో ముంబైలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో వచ్చిన ఈ సిరీస్ తొలి సీజన్ ప్రేక్షకులను కట్టి పడేసింది. కొంకణా సేన్ శర్మ, మోహిత్ రైనా, టీనా దేశాయ్ ప్రధాన పాత్రలు పోషించగా.. డి-డే, బాట్లా హౌస్ చిత్రాల ఫేమ్ నిఖిల్ అద్వానీ ఈ వెబ్ సిరీస్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ఇక ఈ సిరీస్ సీజన్ 2 వస్తున్నట్లు మేకర్స్ ఇటీవలే ప్రకటించారు. అయితే ఈ సీజన్ 2కు సంబంధించి రీసెంట్‌గా ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సిరీస్ నుంచి మేకర్స్ టీజర్ వదిలారు. టీజర్ గమనిస్తే.. మొదటీ సీజన్ 2008లో ముంబైలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో ఉండగా.. రెండో సీజన్ ముంబై వరదల నేపథ్యంలో రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సీజన్ 2 అక్టోబర్ 6 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

## 3న టైగర్ నాగేశ్వర రావు
# ట్రైలర్ విడుదల



మాస్ మహారాజా రవితేజ దర్శకుడు వంశీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాలలో ఇది కూడా ఒకటి. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం అక్టోబర్ 20న గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు ముస్తాబవుతోంది. ఇప్పటికే విడుదలైన గ్రిప్పింగ్ టీజర్, చార్ట్‌బస్టర్ పాటలతో టైగర్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ చిత్ర ప్రమోషన్స్‌పై దృష్టి పెట్టారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలకు సంబంధించిన అప్‌డేట్‌ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అక్టోబర్ 3న పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేయబోతున్నారు. ఈ విషయం తెలుపుతూ ఓ మాసివ్ పోస్టర్‌ని మేకర్స్ వదిలారు. అడవిలో పులిని వేటాడే విధంగా రవితేజ తన ప్రత్యర్థులపై దాడి చేస్తున్నట్లుగా.. ఈ పోస్టర్‌లో రవితేజ కనిపిస్తున్నారు. రవితేజ ఇందులో బీడీ తాగుతూ డాషింగ్‌గా కనిపిస్తున్నారు. ఈ పోస్టర్ చూస్తుంటే అక్టోబర్ 20న టైగర్ వేట మాములుగా ఉండదనేది అర్థమవుతోంది. రవితేజ కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటోన్న చిత్రమిది. ఖచ్చితంగా ఫ్యాన్స్‌కి ఫుల్ మీల్స్‌లా ఉంటుందని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు.జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున ఈ చిత్రం నుంచి ఇప్పటివరకూ రెండు పాటలను విడుదల చేశారు మేకర్స్. రవితేజ సరసన నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి ఆర్ మదీ ఐఎస్‌సి సినిమాటోగ్రఫీ, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, శ్రీకాంత్ విస్సా డైలాగ్ రైటర్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. రేణు దేశాయ్, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలలో నటిస్తున్నారు.



## చిన్నతో ప్రేక్షకుల
# ముందుకు సిద్దార్థ

తెలుగు తెరపై బాయ్స్, నువ్వొస్తానంటే నేనొద్దంటాన, బొమ్మరిల్లు , ఓయ్, వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు కథానాయకుడు సిద్ధార్థ్ . ఆయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా చిత్తా. ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్, ఈటాకీ ఎంటర్‌టైనమెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సేతుపతి సినిమా ఫేమ్ అరుణ్ కుమాం దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మేకర్స్ తమిళ్, మలయాళం, కన్నడ వెర్షన్‌లకు సంబంధించిన టీజర్, ట్రైలర్‌లను విడుదల చేయగా మంచి స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమా తెలుగు వెర్షన్‌కు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. చిత్తా సినిమాను తెలుగులో 'చిన్నా' పేరుతో డబ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఈ సినిమా తెలుగు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు టాలీవుడ్ నాచురల్ హీరో నాని లాంచ్ చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. ఈ మూవీని తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో సెప్టెంబర్ 28న విడుదల చేయనున్నారు.

# రైతులను ముంచుతున్న
# నిఖితా కిసాన్ సేవా కేంద్ర నూనెలు

**- నికిత కిసాన్ సేవా కేంద్ర నూనెలు వాడి మోసపోయిన నల్గొండ జిల్లా రైతులు**
**- జీఎస్టీ అధికారులను సైతం మోసం చేస్తున్నారా.?**
**- తయారీ ఒకచోట, అమ్మకం మరొకచోట- సొంత యూట్యూబ్ ఛానల్ తో రైతులను మభ్యపెడుతున్న నిఖిత కిసాన్ సేవా కేంద్ర**








**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఆరుగాలం శ్రమించి అన్నం పెడుతున్న రైతులకు సున్నం పెడుతున్న నిఖితా కిసాన్ సేవా కేంద్ర పరిశ్రమ మిర్చి పంట రైతులను నిలువెత్తు మోసం చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మేడ్చల్ మండల పరిధిలోని బండమాదారం గ్రామ పంచాయతీ పరిధిలో నిఖితా కిసాన్ సేవా కేంద్ర పేరుతో ఏర్పాటు చేసిన ఆయిల్ పరిశ్రమకు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా గ్రామపంచాయతీకి ఎలాంటి టాక్స్ చెల్లించకుండా మిర్చి పంటలకు సంబంధించిన నూనెలను విక్రయిస్తున్నారు. నిఖితా కిసాన్ సేవా కేంద్ర పేరుతో యూట్యూబ్ ఛానల్ 18 నవంబర్ 2006లో ఏర్పాటు చేసి రైతులకు తప్పుడు ప్రచారాలు చేస్తూ రోజుకు లక్షలు వారి స్వలాభం కోసం సంపాదిస్తున్నారు కానీ అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెడుతున్నామని ఆలోచించకుండా మిర్చి పంట దిగుబడి కోసం తీసుకెళ్లే నూనెల కోసం వందల కిలోమీటర్లు దాటి వచ్చిన రైతులకు ఉదయం ఉప్మాతో అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. వేళల్లో సదరు మిర్చి పంటకు ఎలాంటి రసీదులు లేకుండా కాగితంపైనే రైతు పేరు, తేదీ, ఎంత చెల్లించాడు, డబ్బుల వివరాలు, నూనెల వివరాలుతెలుపుతూ చిన్న కాగితంపై ఇచ్చి ప్యాకింగ్ సెక్షన్కు పంపిస్తే అక్కడ వారు కాగితంపై పేయిడ్ అని రాసి ఉంటే అందులో ఎలాంటి నూనెలు ఉన్నాయో అవన్నీ ఒక కాటన్ లో ప్యాక్ చేసి రైతులకు అందజేస్తున్నారు.



### జీఎస్టీ అధికారులను సైతం మోసం చేస్తున్నారా. ?

నిఖితా కిసాన్ సేవా కేంద్రంలో రైతులు మిర్చి పంట దిగుబడి కోసం కొనుగోలు చేస్తున్న నూనెలకు సంబంధించి టాక్స్ ఇన్వాయిస్ ల పేరుతో రైతులకు బిల్లులు చెల్లించాల్సిన సదరు పరిశ్రమ యాజమాన్యం కేవలం చిన్న పేపర్ ముక్కపై రాసి ఇవ్వడంతో జీఎస్టీ నంబర్ 36ఎఎమ్ఈపీఎమ్3245ఎం3జెడ్ ఆర్ పేరుతో తీసుకున్న లైసెన్ నిజమైనదా.? లేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారా.? ఒకవేళ నిజమైన లైసెన్ సదరు జీఎస్టీ అధికారుల నుంచి తీసుకుంటే ఇన్వైస్, బిల్లులు మిర్చి పంటల దిగుబడి కోసం కొనుగోలు చేసిన నూనెల విషయంలో ఎందుకు జీఎస్టీ ఉన్న బిల్లులు రైతులకు ఇవ్వకుండా కేవలం చిన్న పేపర్ ముక్క ఇవ్వడంతో సదరు సంస్థ జీఎస్టీ అధికారులను సైతం మోసం చేస్తున్నారా అనే విమర్శలు రైతుల నోటి నుంచి వినిపిస్తున్నాయి.



### కంపెనీ అనుమతులు ఒకచోట అమ్మకాలు మరోచోట

నిఖితా కిసాన్ సేవా కేంద్ర పేరుతో మిర్చి పంటకు తయారు చేస్తున్న నూనెలను సర్వే నంబర్ 214/ఎ, అయోధ్య ఎక్స్ రోడ్, కండ్లకోయ పరిధిలో తయారు చేసి మేడ్చల్ మండల పరిధిలో డోర్ నెంబర్ 2-78, బండమాదారం గ్రామం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎలాంటి గ్రామపంచాయతీ నుంచి విక్రయ అనుమతి లేకుండా రోజుకు వందలాది మంది రైతుల నుంచి వేల రూపాయలు తీసుకుని ఈ మిర్చి పంట నూనెలను అమ్ముతున్నారు. ఇదే విషయమై సంబంధిత బండ మాదారం గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా మా దగ్గర ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు.

### నికిత కిసాన్ సేవ కేంద్ర నూనె లు వాడి నిలువన మోసపోయాం నల్గొండ మిర్చి పంట రైతులు..

ఇటీవల కాలంలో మిర్చి పంట వేసిన నల్గొండజిల్లా చింతపల్లి మండలం నలివెలపల్లి గ్రామానికి చెందిన దాదాపుగా పదిమంది రైతులు మిర్చి పంట కోసం నికిత కంపెనీ నుండి నూనెలు తీసుకువెళ్లినట్టు ప్రజాప్రశ్న ప్రతినిదితో మాట్లాడుతూ నికిత కిసాన్ సేవ కేంద్రం నుంచి కొన్న నూనెల ద్వారా దాదాపుగా లక్షలాది రూపాయలు మోసపోయామని గోడువెల్లబోచుకున్నారు బండ మాదారం నుండి తీసుకువెళ్లి వాడిన నూనెలు పనిచేయడం లేదని ప్రస్తుతం ఇంగ్లీష్ మందులు వాడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు సదరు కంపెనీ పైన ఉన్నంత స్థాయి అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేసే విధంగా మేడ్చల్ పత్రికా విలేకరులు అందరూ మాకు తోడుగా ఉండాలని కోరారు కనీసం కంపెనీ వద్దకు వచ్చి అడుగుదామంటే ఎలాంటి రసీదు కూడా మాకు ఇవ్వలేదంటూ తెల్ల కాగితం మీద రాసిచ్చారని రసీదు ఎందుకు ఇవ్వడం లేదు అంటే తెల్ల కాగితంపైనే రాసిఇస్తామని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు మా గోడు ఎవరితో వెళ్లబుచ్చుకోవాలంటూ తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు

### ఈ కంపెనీతో మాకు ఎలాంటి సంబంధం లేదు అగ్రికల్చర్ ఆఫీసర్స్..

బండ మాదారం గ్రామ పరిధిలో కొనసాగుతున్నటువంటి నికిత కిసాన్ సేవా కేంద్ర కంపెనీ విషయంలో మాకు ఎలాంటి సంబంధం లేదని అగ్రికల్చర్ ఆఫీసర్స్ చెప్పడం గమనార్హంకంగా మారింది రైతులకు ఉండే ప్రతి ఉత్పత్తి పైన అగ్రికల్చర్ ఆఫీసర్లు దృష్టిసరించలిసి ఉండగా ఇట్టి కంపెనీకి మా వద్ద నుండి ఎలాంటి లైసెన్స్ లో అందజేయలేదని చెప్పడం విశేషంగా మారింది ఇప్పటికైనా సదరు కంపెనీ పైన సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు రైతులు వాపోతున్నారు

## జనవరిలో అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ



**న్యూ ఢిల్లీ (ప్రశ్న న్యూస్) :** అయోధ్యలోని రామాలయ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. డిసెంబర్ నాటికి మొదటి అంతస్తు పూర్తవుతుందని, వచ్చే ఏడాది జనవరిలో ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 20-24 మధ్య జరిగే ఈ ఉత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తారని చెప్పారు. అయితే ఇంకా తేదీ ఖరారు కాలేదని, బహుశా 22న జరుగవచ్చునని చెప్పారు. సంక్రాంతి తర్వాత ప్రతిష్ఠ ఉత్సవాలకు శ్రీకారం చుడతామని, అయితే భక్తులను మాత్రం 24 నుంచి అనుమతిస్తామని తెలిపారు. ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవానికి 10 వేల మందిని ఆహ్వానించేలా ప్రాథమిక జాబితా సిద్ధమైందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది రామనవమి రోజు సూర్యుడి కిరణాలు గర్భగుడిలోని రాముని నుదిటిపై తాకేలా ఆలయ శిఖరంలో ఉపకరణాల అమరికకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మిశ్రా తెలిపారు.

## పంజాబ్ రైతుల పోరుబాట



**న్యూ ఢిల్లీ (ప్రశ్న న్యూస్) :** పంజాబ్ రైతులు మరో సారి రోడెక్కనున్నారు. సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజల పాటు రైల్ రోకోకు రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. రుణమాఫీతో పాటు, ఇటీవలి వరదల్లో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ప్రకటించాలని, ఎంఎస్‌పీకి చట్టబద్ధ హామీ కల్పించాలన్న మూడు ముఖ్యమైన డిమాండ్లతో మళ్లీ 19 రైతు సంఘాలలు ఏకమై ఆందోళనకు సిద్ధమయ్యాయ. రెండురోజుల క్రింతం జరిగిన రైతు సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ ప్రకటించారు. హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్‌లకు చెందిన రైతు సంఘాలు కూడా తమకు మద్దతు ప్రకటించాయని ఆయన తెలిపారు. పంజాబ్‌లోని 12 నగరాల్లో రైల్వే స్టేషన్లలో తాము రైల్‌రోకో చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

## పారిపోతున్న అర్మేనియా శరణార్థులు



**బాకు (అజర్‌బైజాన్)(ప్రశ్న న్యూస్)** అజర్‌బైజాన్-అర్మేనియా మధ్య వివాదాస్పదంగా ఉన్న గార్నో-కరాబక్ ప్రాంతంలో మరోసారి పరిస్థితులు తీవ్రంగా మారాయి. ఈ ప్రాంతాన్ని గత వారం అజర్‌బైజాన్ స్వాధీనం చేసుకున్న తర్వాత ఇక్కడి నుంచి పెద్ద సంఖ్యలో అర్మేనియా శరణార్థులు పారిపోతున్నారు. గత వారం అజర్‌బైజాన్ ప్రభుత్వం నగార్నో-కరాబక్ సరిహద్దును మూసివేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఆ ప్రాంతంలోని అర్మేనియన్లు సరిహద్దులు దాటుతున్నారు. అర్మేనియాలోని యెరేవన్‌లో ప్రభుత్వ యంత్రాంగం నగార్నో-కరాబక్ ప్రాంతంలోని అర్మేనియన్లను పోరాటం చేసైనా సరే, తమ దేశానికి తీసుకువస్తామని ప్రకటించడంతో ఈ సంఖ్య పెరుగుతూ వస్తోంది. గత వారం రోజుల్లో నగార్నో-కరాబక్ సరిహద్దు దాటుతున్న అర్మేనియన్ల సంఖ్య పెరిగింది. ఇప్పటివరకు 6,500 మంది సరిహద్దు దాటినట్లు అంచనా వేస్తున్నారు. నగార్నో-కరాబక్ ప్రాంతంలో 1,20,000 మంది అర్మేనియన్లు ఉన్నట్లు అంచనా.దీనిపై అర్మేనియా ప్రధాని స్పందించారు. అజర్‌బైజాన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ పని చేస్తోందని ఆరోపించారు. అజర్‌బైజాన్ ప్రభుత్వం మాత్రం శాంతి స్థాపన, ఉగ్రవాద సంస్థలను నిర్మూలించే లక్ష్యంతో నగార్నో-కరాబక్‌లో ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లుగా చెప్పింది. కరాబక్‌లోని ప్రధాన నగరమైన స్టెపనాకెర్ట్‌లోని పెట్రోల్ స్టేషన్‌లో పేలుడు సంభవించి 200 మంది వరకు తీవ్రంగా గాయపడ్డట్లు అక్కడి మానవ హక్కుల ప్రతినిధి గెగ్హం స్టెపన్యాన్ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అయితే పేలుడుకు కారణం ఇంకా తెలియలేదు. అజర్‌బైజాన్, అర్మేనియా మధ్య శాంతిని నెలకొల్పడానికి యూరోపియన్ యూనియన్ చొరవతో ప్రయత్నాలు జరుగుతున్నాయి. అజర్‌బైజాన్, అర్మేనియా దేశాల ప్రతినిధులు బ్రస్సెల్స్ చేరుకున్నారు. మొదట నగార్నో-కరాబక్ సరిహద్దుల మూసివేతపై చర్చించనున్నారు.

# మంత్రి మల్లారెడ్డి పేరున వెలిసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**- మంత్రి మల్లారెడ్డి అవినీతి అక్రమాలకు హద్దు హద్దు లేకుండా పోయిందా.?**
**- అధికారం అండతో అన్ని అవినీతి అక్రమాలేనా.?**
**- పంచాయతీ సెక్రెటరీ మెమొలు ఇచ్చిన జిల్లా పంచాయతీ అధికారులు**



**ఘటికేసర్ (ప్రశ్న న్యూస్)** మంత్రి మల్లారెడ్డి కేసీఆర్ ని అడ్డం పెట్టుకొని మేడ్చల్ జిల్లాని పూర్తిగా స్వాహా చేశారని అవినీతి అక్రమాల ధ్యేయంగా ఆయన పనులు నిర్వహించడం ప్రభుత్వ భూములు సహా చేయడం ఒక్కటేమిటి ఎన్ని చెప్పినా తక్కువే అన్నట్లుగా మంత్రి మల్లారెడ్డి అవినీతి అక్రమాలు ఉన్నాయంటూ ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలకు నిజం చేకూర్చేలా హైవే పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన షట్టర్లను అధికారులకు కూల్చివేశారు.మీరు ఉద్యోగాలు ఎలా చేస్తారో చూస్తామని అధికారులను బెదిరించిన మల్లారెడ్డి అక్రమార్కులు వరంగల్ హై వే పై మంత్రి పేరుతో వెలసిన అక్రమ నిర్మాణాలపై ఘట్కేసర్ పంచాయతీ అధికారులు కూల్చి వేశారు. మంత్రి మల్లారెడ్డి అక్రమ నిర్మాణాలపై పత్రిక లలో కథన పై స్పందించిన జిల్లా అధికారులు కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో నందకిషోర్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధి వెంకటాపూర్ లో అక్రమం గా నిర్మించిన వ్యాపార సముదాయాలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఆదేశాలమేరకు ఎంపీవో పంచాయతీ అధికారులతో కలిసి కూల్చివేతలు చేపట్టారు. వరంగల్- హైద్రాబాద్ జాతీయ రహదారికి అనుకోని నిర్మించిన వ్యాపార సముదాయాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీవో నందకిశోర్,కార్యదర్శులు మల్లారెడ్డి,శశిధర్లు పంచాయ తీ సిబ్బందితో వెళ్ళి ఎక్సవేటర్లతో కూల్చివేతలు చేపట్టారు.అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎంపీవో నందకిషోర్ తెలిపారు.

### ఉద్యోగాలు ఎలా చేస్తారో అని బెదిరించిన మంత్రి మల్లారెడ్డి అనుచరులు

అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడానికి వచ్చిన పంచాయతీ అధికారులను మీరు ఉద్యోగాలు ఎలా చేస్తారో మీ అంతు చూస్తామని బెదిరింపులకు దిగారు మంత్రి మల్లారెడ్డి అనుచరులు. ఈరోజు మీరు కూల్చి వేస్తే రేపు మీ సంగతి తేలుస్తాము అని కూల్చివేతలను అడ్డుకున్నారు. అయిన అధికారులు ఎటువంటి ఒత్తిడికు తలొగక పూర్తిగా



అక్రమ షట్టర్లను కూల్చి వేశారు. ఏది ఏమైనా మంత్రి మల్లారెడ్డి తన దాహానికి హద్దు అదుపు లేకుండా పోయింది లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను స్వాహా చేశారన్న ఆరోపణలు మంత్రి మల్లారెడ్డి పై ఉన్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588